




www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 14TH APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 27 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 14 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 27 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

**ఇరాన్‌పై దాడికి ట్రంప్, ఇజ్రాయిల్ సమాలోచనలు**

**ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన**

వాషింగ్టన్,ఏప్రిల్13 అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమవడంతో పశ్చిమాసియా మళ్లీ నివురుగప్పిన నిప్పులా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు

➢ 2వ పేజిలో..

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్




- ఇందులో బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉంది
- పునర్విభజనను రాజకీయ పావుగా వాడుకుంటున్న మోడీ
- జనాభా లెక్కల అనంతరం మహిళా బిల్లు అని చెప్పారు
- ఆ మేరకే గతంలో బిల్లు పెట్టి..ఇప్పుడీ హడావిడి ఎందుకు?
- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై అనుమానాలు ఉన్నాయి
- 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి
- జనాభా లెక్కల తరవాత నియోజకవర్గాల పునర్విభజనపై చర్చించాలి
- దక్షిణాదిని దెబ్బతీసే కుట్రలో భాగంగానే ఉత్తరాది సీట్ల పెంపు
- 50శాతం సీట్ల పెంపు ఏ ప్రాతిపదకనో ఎందుకు చెప్పడం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,ఏప్రిల్13: మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హిళలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మంత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం

➢ మిగతా 2వ పేజిలో..




# మహిళలంటేనే బిజెపికి చిన్నచూపు

- 15మంది బిజెపి అధ్యక్షులు మారినా..మహిళలకు చోటేది
- ముఖ్య పదవుల్లో కూడా మహిళలకు చోటివ్వని బిజెపి
- కాంగ్రెస్‌లో ఇందిర, సోనియాలు అధ్యక్షులుగా పనిచేశారు
- బండి సంజయ్ విమర్శలు మాని నిజాలు తెలుసుకోవాలి
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి చురకలు

హైదరాబాద్,ఏప్రిల్13 సీట్ల పునర్విభజనలో పర్సంటేజీలు కాదు నెంబర్ ముఖ్యం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో నెంబర్ ముఖ్యం అంటూ.. వాజపేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పడిపోయిందని

➢ మిగతా 2వ పేజిలో..

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు



- వికలాంగులకు ట్రై సైకిళ్లు
- మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ
- ఫోన్‌ల కొనుగోళ్లలో అక్రమాలు లేవన్న తుమ్మల

ఖమ్మం,ఏప్రిల్13 సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు

➢ మిగతా 2వ పేజిలో..

## 21వ శతాబ్దం మహిళలదే..

**కొత్త చరిత్రను లిఖించనున్నాం: మోదీ**

న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సముచిత స్థానం కల్పించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (ఛీఱతీవఅఎతీ వీశీ఑ఱ) అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు.పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు. 21వ శతాబ్దం మహిళలదేనని, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవుతుందని పేర్కొన్నారు.'మహిళా

➢ మిగతా 2వ పేజిలో..

## మహిళా రిజర్వేషన్లపై రేవంత్‌కు అవగాహన లేదు



- పార్లమెంట్ చర్చలో ఎంపిలు ఎవరైనా మాట్లాడవచ్చు
- రేవంత్ ఎక్స్ పోస్ట్‌పై కిషన్ రెడ్డి అభ్యంతరం

హైదరాబాద్,ఏప్రిల్13 మహిళా రిజర్వేషన్లపైన సీఎం రేవంత్ రెడ్డి అవగాహన లోపంతో మాట్లాడుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 15, 16, 17 తేదీల్లో పార్లమెంట్‌లో జరిగే చర్చలో అందరు ఎంపీలు మాట్లాడవచ్చని వెల్లడించారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని

➢ మిగతా 2వ పేజిలో..

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

- చరిత్రాత్మక చట్టానికి నేటితో ఏడాది పూర్తి
- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన
- 3.80 లక్షల మందికిపాస్‌బుక్‌లజారీ



జారీ

పాతసర్వే పద్ధతులకు స్వస్తి- రోవర్లతో సర్వే

- ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్13 ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు

➢ మిగతా 2వ పేజిలో..

# రేవంత్‌కు అవగాహన లేదు

➢ మొదటి పేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్లపై రాజకీయాలు చేయొద్దని కాంగ్రెస్‌ని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఎక్స్ పోస్టుపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పరిపాలన చేసిందని.. అంబేద్కర్ చెప్పిన మహిళల రిజర్వేషన్ల గురించి ఎందుకు పట్టించుకో లేదని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహిళలకు రిజర్వేషన్లు తీసుకువస్తుంటే కోడి గుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 70 కోట్ల మంది మహిళల గౌరవాన్ని పెంచాలని.. వారికి హక్కులు కల్పించాలని రిజర్వేషన్లు తీసుకువస్తున్నామని చెప్పారు. తాము దక్షిణాదిలోనే ఉన్నామని.. ఎవరికీ అన్యాయం జరగకుండా మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలంటే డీలిమిటేషన్ చేయాల్సిందేనని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నేతలు మహిళా రిజర్వేషన్లకు సహకరించాలని కోరారు. పూర్తిస్థాయి సెన్సెస్ రావాలంటే రెండు సంవత్సరాల సమయం పడుతుందని.. మిడిమిడి జ్ఞానంతో మాట్లాడవద్దని హితవు పలికారు. వారానికి ఒకసారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వెళ్తున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక కార్పొరేషన్ పదవి ఇవ్వాలన్న ఢిల్లీకి కట్టలు మోయాలని విమర్శించారు. బీజేపీ విధానం అది కాదని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

➢ మొదటి పేజీ తరువాయి

సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం.

తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం. ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం. మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నాం. సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తాం. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించాం.

తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వేనెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ 77 సంవత్సరాలలో 2కోట్ల 29 లక్షలకు చేరాయి. వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం. భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవడం జరిగింది. శిక్షణ ఇచ్చి 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు సర్వేయర్లను నియమించాం. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వీలైనంత వరకు వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం.'అని వివరించారు

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు

➢ మొదటి పేజీ తరువాయి

మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మరోవైపు, ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించేందుకు అమెరికా, ఇజ్రాయెల్ సిద్ధమవుతున్నట్లు వార్తలు రావడం ఆందోళన కలిగిస్తోంది. హర్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని అమెరికా సెంట్రల్ కమాండ్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో పాటు ఇరాన్‌పై పరిమిత స్థాయిలో సైనిక దాడులను పునరుద్ధరించేలా అగ్రరాజ్య అధ్యక్షుడు ట్రంప్ సలహాదారులు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఈ దాడులకు ట్రంప్ అంగీకరిస్తారా? లేదా అనేదానిపై ఇంకా స్పష్టత లేదు. ఇరాన్ (ఎసజీని)ను నలువైపులా నిర్బంధించి, హర్మూజ్ జలసంధిపై నియంత్రణ తెచ్చుకోవాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మిత్ర దేశాలతో కలిసి ఈ మార్గంలో ప్రయాణించే నౌకలకు భద్రత కల్పించే అంశంపై అమెరికా అధ్యక్షుడు చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అటు, ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ కూడా ఇరాన్‌పై దాడులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇరాన్‌పై దాడుల పునరుద్ధరణ విషయంలో ట్రంప్ నిర్ణయం కోసం ఇజ్రాయెల్ ఎదురుచూస్తున్నట్లు ఆ కథనాలు తెలిపాయి. అయితే, ఈలోగా టెహ్రాన్ తమపై దాడి చేస్తే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని ఐడీఎఫ్ హెచ్చరిస్తోంది. ఇదిలా ఉండగా.. యూఎస్-ఇరాన్ చర్చలు విఫలం కావడంతో పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగాయి. ఇరాన్ పోర్టుల నుంచి నౌకలు హోర్ముజ్ మీదుగా రాకపోకలు సాగించకుండా నేటి సాయంత్రం 7.30 (భారత కాలమానం ప్రకారం) నిర్బంధం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీంతో పాటు ఇరాన్‌పై యూఎస్, ఇజ్రాయెల్‌లు మళ్లీ దాడులు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అణు కార్యక్రమాన్ని వదులుకునేలా ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చేందుకు ఇజ్రాయెల్ దాడులను ప్లాన్ చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్మీ సిద్ధంగా ఉండాలని ఇప్పటికే ఇజ్రాయెల్ రక్షణ దళం చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ జమీర్ ఆదేశించారు. మరోవైపు, ఇరాన్‌పై పరిమిత స్థాయిలో దాడులు చేసేందుకు ట్రంప్, ఆయన సలహాదారులు యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఇరాన్‌ను అన్ని వైపుల నుంచి దిగ్బంధించి చర్చల్లో ప్రతిష్టంభనను తొలగించాలనేది యూఎస్ ప్రభుత్వం ఉద్దేశమని కథనాలు వెలువడ్డాయి. ఈ దిశగా నాటో దేశాలను కూడా రంగంలోకి దింపేందుకు అమెరికా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే హోర్ముజ్ మీదుగా నౌకల రాకపోకలను ఇరాన్ నిలిపివేసిన విషయం తెలిసిందే. హోర్ముజ్ జలాల్లోకి యూఎస్ యుద్ధ నౌకలు వస్తే దాడులు తప్పవని హెచ్చరించింది. చర్చలు విఫలం కావడానికి అమెరికానే కారణమని తేల్చి చెప్పింది. యూఎస్ పెట్టిన అసమంజసమైన డిమాండ్స్ కారణంగానే చర్చల్లో

పీటముడి పడిందని పేర్కొంది. అణు కార్యక్రమం వదులుకునే దిశగా ఇరాన్ నుంచి స్పష్టమైన హామీలు రాలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పేర్కొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోను

బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ది చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది

పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

# 21వ శతాబ్దం మహిళలదే..

సాధికారతా బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 నుంచి అమలు చేయాలనే ఏకగ్రీవ డిమాండ్ ఉంది. 2029 గడువును దృష్టిలో ఉంచుని దీనిపై సమగ్ర చర్చను ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చేపట్టనున్నాం' అని మోదీ తెలిపారు. పరస్పర సహకారం, పార్టిసిపేషన్‌తో ఈ పని నిర్వహించాలని తమ అభిమతమని, ఈసారి కూడా ప్రతి ఒక్కరి సమష్టి కృషితో సభాగౌరవం సమున్నత శిఖరాలకు చేరుకోబోతుందని అన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 20029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా మహిళా రిజర్వేషన్లతో నిర్వహించుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలని, చరిత్రాత్మక మార్పునకు నాంది పలకాలని ఆ లేఖలో కోరారు.

## నాంపల్లి రెడ్‌హిల్స్‌లో అగ్నిప్రమాదం

సకాలంలో మంటలను ఆర్పిన ఫైర్ సిబ్బంది

హైదరాబాద్,ఏప్రిల్13 నాంపల్లి రెడ్‌హిల్స్‌లోని మూడంతస్తుల భవనంలో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. భవనం మూడో అంతస్తులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో భవనంలో 23 మంది నివాసితులు ఉన్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. భవనంలో చిక్కుకున్న 23 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని, ప్రాణనష్టం ఏమీ లేదని అధికారులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉన్నప్పటికీ, అగ్నిమాపక శాఖ సిబ్బంది త్వరితగతిన స్పందించి.. మంటలు ఇతర ఫ్లోర్లకు వ్యాపించకుండా నివారించారు. చివరకు మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలో ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్

➢ మొదటి పేజీ తరువాయి

ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ పక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోందన్నారు. దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి.. పన్నులు కట్టడం, దిల్లీకి వెళ్లి సలాం కొట్టడం అన్నట్లుగా ఉంది. దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి. దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క, పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలంటే బిజెపికి చిన్నచూపు

గుర్తు చేశారు. నెంబర్ లేకుండా రాజకీయాల్లో ఎవరూ ఎవరితోనూ చర్చలు చేయరని అన్నారు. ఇకపోతే ఇప్పటివరకు15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగింది.. కాని ఇప్పటివరకు భారతీయజనతా పార్టీ అధ్యక్షురాలి గా ఒక్క మహిళ నియామకంజరగలేదని సిఎం రేవంత్ చురకలంటించారు. బీజేపీకి మహిళ పట్లగౌరవం, చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా.. అని ప్రశ్నించారు. బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలుదక్షణాది రాష్టాల్లోని ఎస్సీ,ఎస్టీ, మహిళలకు వ్యతిరేకం.. అన్నారు. మా ఎంపీలు తెలంగాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజన పైన కూడా పోరాడుతారని సిఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం అని అన్నారు. పార్లమెంట్ లో బిల్లును ఎలా ఆమోదిస్తారోచూస్తాం.. 60యేళ్లలోమహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది..46యేళ్లలో ఒక్క మహిళను పార్టీ అధ్యక్షురాలిని బీజేపీచేయలేదు.. జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్పదవి కూడా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్న చూపు చూడటమే బీజేపీలక్షణం.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహిళలను చూస్తున్నారు..స్వాతంత్ర్యం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లుకల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ దే.. అన్నారు.

యాభై శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ ఇంటి ముందు బంట్రోతు లుగానిలబడాల్సివస్తుంది.. వాళ్ల అవసరం ఇక ముందు ఉండదన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు కుదీనిపైన లేఖ రాస్తానని సిఎం రేవంత్ అన్నారు. గతంలోనియోజకవర్గాలపునర్విభజన మూడు సార్లు జరిగింది.. 1967 లో 520సీట్లకు పెంచారు,1976 లో 542సీట్లకుపెంచారు..తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింది.. 2001 లో వాజ్ పేయి పునర్విభజన పైన చట్టసవరణ చేశారు. దాని వల్ల 2009 లో తెలంగాణకు17 ఎంపీ సీట్లు , ఆంధ్రాకు25 ఎంపీ సీట్లు వచ్చాయి...తెలంగాణ కు 119 అసెంబ్లీ సీట్లు, ఏపీకి175శాసన సభ సీట్లు పెరిగాయి.. స్థూల ఉత్పత్తిలోఅత్యధికంగాభాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్టాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభాప్రాతిపాదికన సీట్లు లేవు.. 100 శాతం జనాభాప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారని సిఎం గుర్తు చేశారు. సీట్ల పునర్విజభన పైన అఖిల పక్ష సమావేశంతో పాటు అన్ని సంస్థలతోసంప్రదింపులు చేయాలి.. పార్లమెంటులోపునర్విభజన పైన చర్చించాలి.. నిపుణలతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.. అన్ని అసెంబ్లీల్లో చర్చకు పెట్టి పార్లమెంటులో ఆమోదించి నిర్ణయం తీసుకోవాలి.. 2028 మార్చి వరకు ఈ పక్రియను పూర్తి చేయొచ్చు...హడావుడి గా చేసి దేశంలో దక్షణ, ఉత్తరాది మధ్యగ్యాప్ పెంచొద్దని సిఎం రేవంత్ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న కొండవేనా ఫ్యామిలీ



రామగిరి పెద్దపల్లి జిల్లా ఏప్రిల్ 14 అక్షరం న్యూస్

రామగిరి మండలం నాగేపల్లి గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ కొండవేనా దివ్య సుధాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ కొండవేనా ఓదెలు యాదవ్,ఆయన కుమారులు కొండవేనా ప్రభాకర్ యాదవ్ సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి మంత్రి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆకర్షితులై గ్రామ అభివృద్ధి కొరకు ప్రజల అభీష్టం మేరకు కాంగ్రెస్ పార్టీలోకి చేరికైనట్లు ఈ సందర్భంగా కొండవేనా ఓదెలు యాదవ్ అండ్ ఫ్యామిలీ తెలిపారు. తమ నియామకానికి సహకరించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, ఎరుకల బాబురావు , సీనియర్ నాయకులు ఎల్ల రామ్మూర్తి, గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సదానందం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి


- ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )ఏప్రిల్ 13 :

రోడ్డు ప్రమాదాలు అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్సై దుదిమెట్ల నరేష్ యాదవ్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభకు సర్పంచ్ బొల్లం ఉమారాణి అధ్యక్షత వహించగా ఎస్సై పాల్గొని మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం. సీటు బెల్టు ప్రాధాన్యతడిప్రెషన్ డ్రైవింగ్ నియమ నియమాలను ప్రతి ఒక్కరు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఆయన తెలిపారు ఈనెల 16వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవర యాకయ్య పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ వార్డు సభ్యులు యాదరాములు.. ఇమ్మడిశెట్టి అనిత,సురేష్,శ్రీనివాస్. వివో సిఎ లు మినుముల పద్మావతి కోళ్ల కీర్తన.. లక్ష్మి అంగన్వాడి టీచర్లు కవిత శ్రీలత నాగమణి.. ఆటో యూనియన్ అధ్యక్షులు అడ్డూరి శ్రీనివాస్ గ్రామ ప్రముఖులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్ స్కూల్ ఇంటర్ టాపర్స్ కి సన్మానం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 13 :

వెల్దీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో 2026 ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన కళాశాల, మండల టాపర్లకు ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘన సత్కరించారు. కాలేజీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాపాక తేజస్విని (బిపిసి 2వ సంవత్సరం) 942/1000, మనుపాటి స్వాతి (ఎంపీసీ 2వ సంవత్సరం) 851/1000, ముసిపట్ల చరీనా (సీఇసీ 2వ సంవత్సరం) 704/1000, జీడికంటి యోగమృత (బిపిసి 1వ సంవత్సరం) 423/440, తోటకూరి రాకేష్ (ఎంపీసీ 1వ సంవత్సరం) 397/470, గుర్రం మనస (సీఇసీ 1వ సంవత్సరం) 343/500 మార్కులు సాధించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ ఈ విద్యార్థుల విజయాలు రాబోయే తరాలకు ప్రేరణగా నిలుస్తాయని, కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ కందగట్ల, గడ్డం జయశ్రీ, మల్లం శ్రీధర్, గాజర్ల రుద్రమదేవి, పాలకుర్తి వినీల, ద్యావత సౌజన్యప్రియ, కట్టా రాజు, పోరిక పార్వతి, దారం శ్రీను, బొల్లికొండ విజయ, కోమటి మోహన్రావు, షహేనా సుల్తానా, తుమ్మ రవి, శశికుమారి, కాసం మాలతి, ఐనపనూరి లలిత, బిదరికోట సురేఖ, కొదిరిపాక వసంత మాధురి, అమనగంటి బాలరాజు, మరపాక రాజయ్య, రేణుక, వెనిల్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ సదస్సు విజయవంతం

- **బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**




శేరిలింగంపల్లి ఏప్రిల్ 13 అక్షరం ప్రతినిధి: బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో యాదవ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ రాజకీయ సదస్సు విజయవంతంగా ముగిసింది. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా యాదవ సంఘాలకు చెందిన నాయకులు, నాయకురాళ్ళు భారీ ఎత్తున తరలి వచ్చి యాదవ రాజకీయ సదస్సును విజయవంతం చేసినట్లు బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. "యాదవ్‌లపై కొనసాగుతున్న రాజకీయ అన్యాయాన్ని ఇక సహించమని ఐక్య శక్తితో హక్కులు సాధించాలనే ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు యాదవ్ జేఏసీ రాజకీయ సదస్సు. సదస్సు ప్రారంభోత్సవానికి ముందుగా బీసీల ఆరాధ్య దైవమైన బీసీ హక్కుల కోసం నిరంతరం పోరాడిన బిపి మండల్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. మండల్ ఆశయాలను సాధిద్దాం అన్న ప్రతిజ్ఞ పూనారు. ఈ సదస్సు యాదవ్ సమాజంలో నూతన ఉత్సాహాన్ని నింపింది. సభ నిర్వహణ కమిటీ సభ్యులు యాదవ్ జేఏసీ చైర్మన్ డా. దాసరి అజయ్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ డా. చిలకల శ్రీనివాస్ యాదవ్ సభను ఉద్దేశించి కీలక ప్రసంగాలు చేశారు. సదస్సులో పలువురు వక్తలు ప్రసంగిస్తూ దేశంలోనే పెద్ద సామాజిక వర్గాలలో ఒకటైన యాదవ్ సమాజం సంఖ్యలో బలంగా ఉన్నప్పటికీ తెలంగాణాలో రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాలలో అన్యాయానికి గురవుతోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ్‌లలో ఐక్యత లేకపోవడం, సమన్వయం లేకపోవడం వల్లే మనకు రావలసిన హక్కులు ఇతర వర్గాల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికీ యాదవ్ సమాజం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించబడుతోంది తప్ప, అధికారంలో సరైన భాగస్వామ్యం కల్పించడం లేదని వారు తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి, తరువాత పూర్తిగా మర్చిపోతున్న రాజకీయ నాయకుల ద్వంద్వ వైఖరిని ఎండగట్టేలా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. యాదవ్‌లకు రావలసిన కార్పొరేషన్ నిధులను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం, నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఇవ్వకపోవడం, యాదవ్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించకుండా ఆలస్యం చేయడం, ప్రభుత్వ స్థాయిలో సరైన గుర్తింపు లేకపోవడం ఇవన్నీ యాదవ్‌లపై జరుగుతున్న వ్యవస్థాగత అన్యాయానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రజా ప్రతినిధులు యాదవ్‌లను కేవలం ఓట్ల కోసం మాత్రమే ఉపయోగించుకుని, అధికారంలో భాగస్వామ్యం ఇవ్వకుండా కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై యాదవ్ సమాజం మౌనంగా ఉండరాదని, రాజ్యాంగబద్ధంగా పోరాటం చేస్తూ మన హక్కులను సాధించుకునే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి యాదవ్ నాయకుడు తన ప్రాంతంలో సమాజాన్ని చైతన్యవంతం చేసి, ఐక్యత కోసం కృషి చేయాలని సూచించారు.



యాదవ్ సమాజం కేవలం సామాజికంగా కాకుండా రాజకీయంగా కూడా బలపడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాజకీయ అధికారమే సమాజ అభివృద్ధికి ప్రధాన ఆయుధమని, అందుకోసం ప్రతి యాదవ్ యువకుడు, నాయకుడు రాజకీయంగా చైతన్యవంతం కావాలని పిలుపునిచ్చారు. యాదవ్‌లకు సరైన ప్రాతినిధ్యం లభించాలంటే ఐక్య శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉందని, చిన్నచిన్న విభేదాలను పక్కన పెట్టి ఒకే వేదికపైకి రావాలని సూచించారు. యాదవ్ జేఏసీ ఈ దిశగా చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. బీసీల పితామహుడు బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా ఈ మహాసభ నిర్వహించినట్లు తెలిపారు. మండల్ బీసీల హక్కుల కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కోక్ పేట్ లోనీ యాదవ భవనాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం త్వరగా స్పందించి ఈ భవనాన్ని ప్రారంభించి యాదవ విద్యార్థులకు అంకితం చేయాలని డిమాండ్ చేశారు. ఈశ్వరమ్మ యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాల్లో ముందజలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, వైస్ చైర్మన్ చిలకల శ్రీనివాస్ యాదవ్, హైదరాబాద్ ఎంపీ కంటెస్టెడ్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, ఉప్మల పాండు యాదవ్, రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి ఒట్టే జానయ్య యాదవ్, జాం బాగ్ యాదవ్ సంఘం చైర్మన్ చిట్టబోయిన నందకిషోర్ యాదవ్, జెసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతినేని పాములేటి యాదవ్, సిరిబోయిన రమణ యాదవ్, షాద్నగర్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, రామకృష్ణ యాదవ్, ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్, అంబర్పేట్ శ్రీనివాస్ యాదవ్, వికారాబాద్ జిల్లా శ్రీశైలం యాదవ్, యాదవ్ సంఘాల నాయకులు, జేఏసీ రాష్ట్ర, నాయకులు జిల్లా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

# ఎన్నికల నేపథ్యంలో నాందేడ్‌లో ఎస్ఎస్ఏ కార్యక్రమం ఐదవ రోజు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

నాందేడ్‌లో కొనసాగుతున్న ఎస్ఎస్ఏ (సంస్థాగత బలోపేత కార్యక్రమం) ఐదవ రోజు చురుకుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకుడు హోర్కరా వేణుగోపాల్ రావు నగరంలోని కీలక నాయకులతో వ్యక్తిగతంగా సమావేశాలు నిర్వహించి, పార్టీ బలోపేతంపై సమగ్రంగా చర్చించారు. స్థానిక రాజకీయ పరిస్థితులు, కార్యకర్తల అభిప్రాయాలు, భవిష్యత్ కార్యాచరణపై వివరాలు సేకరించారు. అనంతరం నాందేడ్ పార్లమెంట్ సభ్యుడు రవీందర్ చవాన్ నాయకత్వంలో నాయగావ్ అసెంబ్లీ నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు హనుమంత్ రావు పాటిల్‌తో పాటు మూడు తాలూకాల బ్లాక్ అధ్యక్షులు, సర్పంచులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఇక నాయగావ్ ప్రాంతంలో బ్లాక్ అధ్యక్షులు, తాలూకా అధ్యక్షులు, సేవాదళ్, కిసాన్ కాంగ్రెస్ ప్రతినిధులు మరియు సీనియర్ నాయకులతో పరిశీలకుడు హోర్కరా వేణుగోపాల్ రావు వ్యక్తిగతంగా, సమూహాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో స్థానిక సమస్యలు, పార్టీ నిర్మాణ బలోపేతం, రాబోయే రాజకీయ వ్యూహాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. మొత్తం మీద ఐదవ రోజు కార్యక్రమాలు



పార్టీని గ్రామ స్థాయి నుంచి బలపరిచే దిశగా సానుకూలంగా సాగినట్లు నాయకులు అభిప్రాయపడ్డారు.



## కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు ప్లేట్లు, మరియు గ్లాసుల పంపిణీ



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గోదావరిఖని హనుమాన్ నగర్ లోని ప్రైమరీ స్కూల్

కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో సోమవారం స్వర్గీయ శ్రీపాద రావు వర్ధంతిని పురస్కరించుకుని హనుమాన్ నగర్ లోని ప్రైమరీ స్కూల్ పిల్లలకు ప్లేట్స్, మరియు గ్లాసుల పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడుబొంతల రాజేష్,కొప్పుల శంకర్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా పార్టీలకు అతీతంగా స్పీకర్ పదవికి వన్నెతెచ్చిన గొప్ప వ్యక్తి శ్రీపాదరావు అని పేద ప్రజలను కాపాడుతూ ఇప్పటికీ ప్రజాసేవలో నిమగ్నమై ఉండే గొప్ప వ్యక్తి అని కొని ఆడారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ కార్పోరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్ ,దూళికట్ట సతీష్, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు దాసరి విజయ్, కాంగ్రెస్ నాయకురాలు కనకలక్ష్మి,లీగల్ సెల్ కన్వీనర్ ఏజిపి ముష్కి రవికుమార్ యాదవ్, కాదాసి శేఖర్, పోయిల సాగర్, వంశీ ప్రతాప్, బైరిమల రాజ్ కుమార్, కమల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా కాటం సత్యం ప్రమాణ స్వీకారం



రామగిరి,(పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 13 అక్షరం న్యూస్

కాళేశ్వర దేవస్థానం డైరెక్టర్‌గా రామగిరి మండలం సెంటినరీకాలనీ కి చెందిన కాటం సత్యం సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. కాళేశ్వర దేవస్థానం ఆవరణ లోనిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారుల సమక్షంలో కాటం సత్యం డైరెక్టర్ పదవికి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవస్థానం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.దేవస్థాన ఆదాయ వనరులను పెంపొందించడం, పారదర్శకంగా నిర్వహణ చేపట్టడం, భక్తుల సౌకర్యాల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం తన ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొని కాటం సత్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో బాలికకు తీవ్ర గాయాలు



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 14(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం మాసంపల్లి గ్రామంలో కావ్యశ్రీ (9) ఇంటి స్లాబ్‌పై ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుత్ మెయిన్ లైన్ వైర్లను తాకిందివిద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిన చిన్నారిని చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందిన వెంటనే 108 పైలట్ గోవర్ధన్, ఈఎంటి రాంబాబు ఘటనా స్థలానికి చేరుకొని, పాపకు ప్రాథమిక చికిత్స అందిస్తూ అత్యవసరంగా నర్సంపేట ఆసుపత్రికి తరలించారు

## ఎన్టిపిసి ప్లాంట్లో ఐసిహెచ్ కాంటీన్ లో తినుబండారాలలో నాణ్యత పాటించండి

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి ప్లాంట్ లో పనిచేసే కార్మికులందరికీ ఐ సి హెచ్ క్యాంటీన్ తరపున టీ, స్నాక్స్ తయారీలో ప్రమాణాలు పాటించి నాణ్యమైన టీ మరియు స్నాక్స్ అందించాలని కోరుతూ సిఐటియు అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్‌ఆధ్వర్యంలో సోమవారం ఎన్టిపిసి ప్లాంట్ లో ఐ సి హెచ్ మేనేజర్ కు మెమొరాండం సమర్పించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్,గిట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ టీ నాణ్యత ,టీ తయారీలో ప్రమాణాలు పాటించడంలేదని, రుచి మరియు నాణ్యత పూర్తిగా తగ్గిపోయాయని అలాగే స్నాక్స్ నాణ్యత లోపించిందని,కొన్నిసార్లు అవి సరిగ్గా ఉడకడం లేదని ఫిర్యాదు చేశారు.అలాగే టీ అందించే గ్లాసులు చాలా అపరిశుభ్రంగా ఉన్నాయని,ఇది ఆరోగ్యానికి ప్రమాదకరమని,వెంటనే అపరిశుభ్రమైన గ్లాసులను తీసివేసి, వాటి స్థానంలో కొత్త గ్లాసులను వాడాలని ఐ సి హెచ్ క్యాంటీన్ మేనేజర్ తో క్యాంటీన్ సేవల పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ వారికి మెమొరాండం ఇచ్చారు.యూనియన్ ఉపాధ్యక్షులు దండ రాఘవరెడ్డి, కోశాధికారి ఏ రమేష్, నాయకులు కే మల్లేష్, కే రాజకుమార్, టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు. క్యాంటీన్లో పనితీరు మెరుగు కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. యాజమాన్యానికి ఫిర్యాదు చేస్తామని, నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు.

## ఎన్టిపిసి ఏఐటియుసి కార్యవర్గాన్ని పరిచయం చేస్తూ ఈడికి లేక సమర్పణ

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

: రామగుండం ఏరియా ఫ్యాక్టరీ కాంట్రాక్ట్ క్యాజువల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) తరపున నూతన కార్యవర్గాన్ని ప్రకటిస్తూ, ఆ కార్యవర్గ వివరాలను ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు లేఖ రూపంలో సమర్పించారు. యూనియన్ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా నూతన కమిటీ కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. ప్లాంట్‌లోని వివిధ విభాగాలైన బంకర్ లెవెల్, సోలార్, యాష్ పాండ్, మెయిన్ ప్లాంట్ ఈ/ఎం, బాయిలర్ మెయింటెనెన్స్, డోజర్ సెక్షన్, ఏహెచ్పీ, క్రషర్ హౌస్, టీపీ-3, స్టాకర్ రీక్లెయిమర్స్, వర్క్‌షాప్, హౌస్ కీపింగ్ యూనిట్లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ నూతన కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడిగా కడారి సునీల్, అధ్యక్షుడిగా రెడపాక లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహాదేవుని శంకర్, జనరల్ సెక్రటరీగా నంసాని శంకర్ బాధ్యతలు స్వీకరించారు.కార్యవర్గ సభ్యులు: కె. మల్లేష్, పి. పోశం, ఎం. రాజమల్లయ్య, ఎస్. మల్లేష్, ఎన్. భిక్షపతి, ఆర్. సతీష్, జక్కుల రవి, జి. రాంబాబు, ఆర్. బాలయ్య, జి. రమేష్, ఎన్. సుదర్శన్, జి. హరీష్, ఎం. మధర్, ఎన్. నారాయణ, వెంకన్న, ఎం. సాంబయ్య తదితరులు ఉన్నారు

# ఇందిరానగర్ సంజయ్ నగర్ లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇంద్ర నగర్ లో అరైవ్ లైవ్ కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని పట్టణంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి రామగుండం మేయర్ మహంకాళి స్వామి గోదావరిఖని ఎసిపి ఎం రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారుఈ సందర్భంగా లిఏసీపీ మాట్లాడుతూ,లి ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి వాహనం పై బయలుదేరి పని ముగించుకుని మరల తిరిగి ఎలా అయినా కాదు... ప్రాణాలతో ఇంటికి సురక్షితంగా చేరుకోవాలి" అన్నారు. ఇటీవల గోదావరిఖనిలో జరిగిన పలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం డ్రైవర్ల నిర్లక్ష్యమేనని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని చెప్పారు. వాహనదారులు తమ భద్రత కోసం, తమ కుటుంబాల కోసమే ట్రాఫిక్ నియమాలు పాటించాలని కోరారు. పోలీసులు సేకరించిన ప్రమాదాల వివరాలను విశ్లేషించగా, ఎక్కువ ప్రమాదాలకు వాహనదారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని వెల్లడైంది అన్నారు. కారు, లారీ,




బైక్, ట్రాక్టర్ డ్రైవర్లు సైతం ట్రాఫిక్ నియమాలను పాటించకపోవడం వల్ల ప్రమాదాలం చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. ముఖ్యంగా ట్రాక్టర్లలో భారీ శబ్దంతో సంగీతం పెట్టడం వల్ల హారన్ వినిపించకపోవడం, బైక్ పై వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించకపోవడం వంటి అంశాలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని హెచ్చరించారు. మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ... .గంజాయి , మత్తు పదార్థాల వినియోగంపై ఆందోళన వ్యక్తం చేశారు. యువత తప్పుడు మార్గంలో వెళ్లి కుటుంబాలను నష్టపరిచే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఇందిరానగర్, సంజయ్ గాంధీనగర్ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని పోలీసు వారు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. మన ప్రాంతం మారాలి, మనమే మారాలి అని అందరూ అనుకోవాలని ఇందిరానగర్, సంజయ్ గాంధీనగర్ ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. యువత విద్యపై దృష్టి పెట్టి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా నిర్లక్ష్యమైన డ్రైవింగ్ చేస్తూ ప్రాణాలను కోల్పోయి గాయాలపాలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు.

డీసీపీ రామ్ రెడ్డి గారు మాట్లాడుతూ

రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్ ఉపయోగించడం వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రజల సహకారం లేకుండా పోలీసుల ప్రయత్నాలు ఫలించవు. అందరూ కలిసి పనిచేస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చు అని తెలిపారు.పోలీసులు ఈ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని డీసీపీ హామీ ఇచ్చారు.రామగుండం మున్సిపల్ 46వ డివిజన్ పోలీస్ ఆఫీసర్ రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు యువత అందరితో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, మిగతా వారితో పాటించేలా చేస్తామని ప్రమాద రైతు ప్రాంతంగా ఏర్పాటుకు తమ వంతు కృషి తప్పక చేస్తామని ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ ఈ అనూష, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది, 46 వ డివిజన్ అధ్యక్షుడు అనిల్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## గోదావరిఖనిలో దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని బస్టాండ్ ఎదుట ఉన్న శ్రీపాద రావు విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి వినమ్రంగా నివాళులు అర్పించారు. తరువాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, శ్రీపాద రావు ప్రజాసేవలో చేసిన విశేష కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## అసత్య ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్న బిఆర్ ఎస్ పార్టీ

- **సోషల్ మీడియా కోఆర్డినేటర్ -సిరిగిరి సురేష్**




మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 13()

కొత్తగూడ గత కొన్ని రోజులుగా ప్రభుత్వంపై, ముఖ్యంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మహోత్యులు లిధనసరి అనసూయ సీతక్క గారి పై వస్తున్న అవినీతి ఆరోపణలు కేవలం రాజకీయ ఉద్దేశంతో కూడుకున్నవని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్ కొట్టిపారేశారు. పారదర్శకమైన పాలన అందిస్తుంటే, ఓర్వలేక ప్రతిపక్షాలు మరియు బిఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా విభాగం నాయకులు స్వార్థ ప్రయోజన శక్తులు పనిగట్టుకొని లిమంత్రి సీతక్కలి పై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వారు మండిపడ్డారు. వాస్తవాలు ఇవే నిరాధారమైన ఆరోపణలు: ఏ ఒక్క ఆధారమూ లేకుండా కేవలం మాటలతో నైతిక ధైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందిపారదర్శక టెండర్లు ప్రభుత్వంలో ప్రతి పైసా ఖర్చు డిజిటల్ రూపంలో, పారదర్శకమైన టెండర్ల ప్రక్రియ ద్వారానే జరుగుతోంది. ఇందులో అవినీతికి తావులేదుప్రజల మద్దతు క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయి. ఈ విజయాలను చూసి భయపడే ఇలాంటి తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు.చట్టపరమైన చర్యలు తప్పవు ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా, మంత్రి సీతక్క వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే శక్తులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. మేము చేసే ప్రతి పని ప్రజల సాక్షిగా, చట్టబద్ధంగానే జరుగుతోంది. ఇలాంటి గాలి వార్తలను ప్రజలు ఎవర నమ్మరని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇకనైనా బుద్ధి మర్చుకొని అభివృద్ధి లో భాగం కావాలని లేని యెడల ప్రజలే వచ్చే ఎన్నికలో తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.

## డా: బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్ల ను పరిశీలించిన ఆర్జీ3 జియం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 13 అక్షరం న్యూస్:
డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయంతి వేడుకల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం ముందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద చేస్తున్న ఏర్పాట్లను సోమవారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్దేశించిన పనులను, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బి.వి. సత్య నారాయణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఎస్సీ లైజన్ ఆఫీసర్ జి.మహేష్, అధికారులు వి.సునీల్ ప్రసాద్, షబ్బీరుద్దీన్, రాజేశం, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు బత్తుల శంకర్, బాలఅంకూస్, కిషన్ నాయక్, తదితరులు ఉన్నారు.జేవీ కాలనీలో పార్కు స్థలాలు కనుమరుగైపోతున్నాయి

## బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి



శేరిలింగంపల్లి ఏప్రిల్ 13 క్రైమ్ ప్రతినిధి:
శ్రీరామ్ నగర్ డివిజన్ పరిధిలో గల జెవీ కాలనీలో పార్కులు కనుమరుగైపోతున్నాయి. సోమవారం శ్రీరామ్ నగర్ డివిజన్ జేవీ కాలనీలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శేరిలింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు మారబోయిన రవికుమార్ యాదవ్, పలువురు బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో పార్క్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్కు స్థలాలను కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో తమ సొంత ఆస్తులు మాదిరిగా ఉపయోగిస్తున్నారు, పార్కు స్థలాలు అంటే ప్రశాంత వాతావరణం కొరకు ఉపయోగించేది పోయి తమ సొంత అవసరాల నిమిత్తం పార్కులను కబ్జాకు సైతం ప్రయత్నిస్తున్నారు. పార్కులను పరిరక్షించేది పోయి కొంతమంది బిల్డర్లకు మద్దతు పలుకుతున్న అధికారులు, రాజకీయ నాయకులు. ఇకనైనా ఇలాంటి చర్యలు మానేసి కాలనీవాసులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే, జిహెచ్ఎంసి అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని అన్నారు. జేవీ కాలనీలోని పార్కులపై ఎమ్మెల్యే అధికారులు చర్య తీసుకోకుంటే బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా వచ్చి కాపాడుకుంటామని, ప్రతి మనిషి ఒక చెట్టు నాటి అక్కడ నివసించే ప్రజలకు ప్రశాంత వాతావరణాన్ని తీసుకొస్తామని తెలిపారు. రవి యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత నాయకులు అధికారులు ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారని, ప్రభుత్వ స్థలాలు పార్కులు ఆక్రమణకు గురవుతున్న చూస్తూ ఉండడం సరికాదని అన్నారు. ప్రజలకు మంచి వాతావరణాన్ని కల్పించడంలో ప్రభుత్వాలు నాయకులు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మార్వో కార్యాలయం వద్ద టిఆర్ఎస్ నేత కౌశిక హరి ఆందోళన




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం తహసీల్దారు (ఎమ్మార్వో) కార్యాలయం గత 14 రోజులుగా సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయంలో ఎమ్మార్వో లేకపోవడం, సిబ్బంది అందుబాటులో లేకపోవడం కారణంగా ఆదాయం, ధృవపత్రాలు, భూ సంబంధిత సేవలు పూర్తిగా నిలిచిపోయినట్లు తెలుస్తోంది.ఇటీవల కార్యాలయ సిబ్బంది మూకుమ్మడిగా సెలవులు తీసుకుని, రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వినిపించిన నేపథ్యంలో, ప్రజలకు అందాల్సిన సేవలు మరింత ఆలస్యమవుతున్నాయి. ఈ పరిస్థితిపై సామాన్య ప్రజలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు కూడా తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి రామగుండం ఎమ్మార్వో కార్యాలయాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తహసీల్దారు కార్యాలయం మూసివేయబడటం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని విమర్శించారు. ప్రజలకు అత్యవసరమైన సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయం ఇలా పనితీరు కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.ప్రజలు తమ పనుల కోసం రోజూ కార్యాలయానికి వచ్చి తిరిగి నిరాశతో వెళ్తున్నారని, ముఖ్యంగా పేద మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఎమ్మార్వోను నియమించి, కార్యాలయ సేవలను పునఃప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విధంగా, సమస్యను తక్షణం పరిష్కరించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కౌశిక్ హరి హెచ్చరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోదాటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ జి వన్ ఏరియాలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన జిఎం





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం ఆర్.జి--1 ఏరియాలోని జి.డి.కె. నెం. 2 ఢ 2ఏ ఇంక్లైన్ గనుల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాల్లో ఆర్.జి--1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ పాల్గొన్నారు. గని అధికారులు, ఉద్యోగులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.మొదట జి.డి.కె--2 ఇంక్లైన్‌లో దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రెండవ ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. తరువాత అండర్‌గ్రౌండ్ సెమీ మెకానైజ్డ్ మైనింగ్ మోడల్‌కు సంబంధించిన సాంకేతిక నైపుణ్య ప్రదర్శన మోడల్‌ను ఆవిష్కరించారు. అదే గనిలో ఏర్పాటు చేసిన ఉద్యానవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే జి.డి.కె--2ఏ గనిలో నూతనంగా నిర్మించిన నాలుగో స్యాండ్ బంకర్‌ను కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు జి.ఎం కె. చంద్రశేఖర్, ఎఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, జి.డి.కె కోల్ మైన్ (2, 2ఏ ఢ 5) పి.ఓ డి. రమేష్, డి.జి.ఎం (సివిల్) కే.డి.ఎన్ వర ప్రసాద్, స్టాట్యూటరీ మేనేజర్ డి. రమేష్ బాబు, గని మేనేజర్ షైక్ అల్లాఉద్దిన్, అడిషినల్ మేనేజర్ మాత్యు జాన్సన్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు దొంత వెంకటేశ్వర్లు, రావుల దామోదర్, సల్మాన్, సంక్షేమాధికారి డి. గణేష్, ఫిట్ సెక్రటరీలు పొన్నాల వెంకటయ్య, కారంపూడి వెంకన్న, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# రామగుండంలో ఎమ్మార్వో కుర్చీ ఖాళీ.. ఫైళ్లు పెండింగ్!!

- అగమ్యగోచరంగా రామగుండం విద్యార్థుల భవిష్యత్తు
- పైచదువులకు అడ్డంకిగా మారిన రెవెన్యూ జాప్యం
- నియోజకవర్గం అస్తవ్యస్తం.. ఎమ్మెల్యే మౌనం
- కలెక్టర్ గారూ కదలండి! తక్షణమే ఎమ్మార్వోను నియమించాల్సిందే
- బీజేపీ నేత కందుల సంధ్యారాణి ధ్వజం





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం నియోజకవర్గంలో ప్రభుత్వ పాలన గాడి తప్పి, సామాన్యుడి గోడు వినే నాథుడే కరువవ్వగా, అటు అధికార యంత్రాంగం నిర్లక్ష్యం, ఇటు పాలకుల ఉదాసీనత వెరసి రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని చెప్పడానికి ఇక్కడి కార్యాలయాల దుస్థితే సజీవ సాక్ష్యం అని రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మండిపడ్డారు. నిత్యం ప్రజా సమస్యలతో కిటకిటలాడాల్సిన రామగుండం తహసీల్దార్ కార్యాలయం ప్రస్తుతం పూర్తిస్థాయి ఎమ్మార్వో లేక వెలవెలబోతుండగా, ఇన్చార్జ్ పాలనలో ఫైళ్లు అటకెక్కి సామాన్యులు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా కనికరించే వారు లేకపోవడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అంతర్గాం తహసీల్దార్ కార్యాలయం నిత్యం అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి, పైసలు ఇస్తేనే పనులు జరుగుతాయన్న రీతిలో బరితెగించి వ్యవహరిస్తుంటే, అక్రమార్కుల అరాచకాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఉన్నతాధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది అని అన్నారు. మరీ ముఖ్యంగా విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ పైచదువుల కోసం ఆశగా ఎదురుచూస్తున్న విద్యార్థులకు నివాన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందక వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంటే, తమ పిల్లల అడ్మిషన్ల కోసం సర్టిఫికెట్లు రాక తల్లిదండ్రులు అనుభవిస్తున్న నరకయాతన వర్ణనాతీతంగా ఉంది. అసలు నియోజకవర్గంలో ఇంతటి దారుణ పరిస్థితులు తాండవిస్తున్నా రామగుండం ఎమ్మెల్యే ఎక్కడ ఉన్నారని, ఆయనకు ప్రజల సమస్యల కంటే రాజకీయాలే ముఖ్యమా అని ప్రశ్నిస్తూ బీజేపీ మహిళా నేత కందుల సంధ్యారాణి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



ఇన్ని రోజులుగా ఇంత తతంగం జరుగుతున్నా కనీస చర్యలు తీసుకోకపోవడం పాలనా వైఫల్యానికి పరాకాష్ట అని, జిల్లా కలెక్టర్ తక్షణమే కలుగజేసుకొని రామగుండం మండలానికి శాశ్వత ప్రాతిపదికన ఎమ్మార్వోను కేటాయించి విద్యార్థుల ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.అధికారులు ఆఫీసులకు రావడానికే జంకుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని, ఇకనైనా ప్రజాప్రతినిధులు నిద్ర మత్తు వీడి ప్రజల పక్షాన నిలబడాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని సంధ్యారాణి హెచ్చరించారు ...త్వరితగతిన కార్యాలయంలో ఎమ్మార్వో గారిని నియమంచి ప్రజల ఇబ్బందులు తొలగించాలని జిల్లా కలెక్టర్ గారిని కోరుతూ అనంతరం వారి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు..ఈ కార్యక్రమంలో సులవ లక్ష్మీ నరసయ్య - పద్మ, తడగొండ నరసయ్య మరియు అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్,ఊరకొండ అపర్ణ, వెల్తూరి రజిత రాజయ్య,గోగుల రమేష్,ఆలకుంట మహేష్,చిలువేరి కుమార్,బూడిద హర్ష,రామగిరి నరేష్, అందే రాజ్ కుమార్ చారి ,బాలసాని సత్తయ్య గౌడ్,అంకరి భరత్, కొట్టే నరేష్, జక్కన బాలు, హనుమాన్ల వెంకటేష్,జక్కుల ప్రవీణ్-పద్మ , శిలారపు కళ్యాణ్ , శ్రీకాంత్, ఎరుకొండ తిరుపతి, ఎల్తపు రాజు, బండారి శాం పటేల్ ,బియ్యాల శ్రీకాంత్, బుంగ మహేష్, శంకరమ్మ,తీగుట్ల నవీన్,మాదర బోయిన రాకేష్, సునీల్,ఐలేష్,సాయి, కోడూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు...



## గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్వాడ్



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్ )
చొప్పదండి పట్టణం లోని గాంధీ నగర్ లో గల 5 వ అంగన్వాడీ కేంద్రం లో సోమవారం రోజున పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు.స్థానిక ఆహార పదార్థములు, చిరు దాన్యములతో, ఆరోగ్యకరమైన వంటకాల ప్రదర్శన చేశారు.అలాగే వంటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఐసీడీస్ సూపర్ వైజర్ నశ్రత్,అంగన్వాడీ కేంద్రం టీచర్ దేవమణి, పిల్లల తల్లులు, ఆయా పాల్గొన్నారు.



## రామగుండం ఆర్ఎస్‌టిపిఎస్‌లో నూతన ఫైర్ ఇంజన్ ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఆర్ఎస్‌టిపిఎస్ సిఐఎస్ఎఫ్ యూనిట్‌లో సోమవారం నూతన ఫైర్ ఇంజన్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ వాహనం ప్రారంభంతో ప్లాంట్‌లో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందన



సామర్థ్యం మరింత బలోపేతం కానుంది. ఈ ఫైర్ ఇంజన్‌ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ యూనిట్ కమాండెంట్ నవనీత్ కౌర్ పాల్గొన్నారు. ఈ నూతన ఫైర్ ఇంజన్ ప్రవేశంతో ప్లాంట్ భద్రతా వసతులు మరింత మెరుగుపడటంతో పాటు, అగ్నిప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఎన్టీపీసీ సంస్థ భద్రతా ప్రమాణాలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ తీసుకున్న ఈ చర్య ప్రశంసనీయం అని పేర్కొన్నారు.




## ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి: రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్ళికేరి



మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఏప్రిల్ 13 /అక్షరం న్యూస్–

రాష్ట్రంలో మే 11వ తేదీ నుండి చేపట్టనున్న ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర జనగణన సంచాలకులు భారతి హోళ్ళికేరి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె ఇండ్ల గణన ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇండ్ల జాబితా బ్లాక్‌ల రూపకల్పన, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం మరియు శిక్షణ కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఈ గణన వివరాల ఆధారంగానే అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఆమె స్పష్టం చేశారు. నస్పూర్‌లోని కలెక్టరేట్ నుండి ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలో ఇండ్ల గణనను నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపడతామని తెలిపారు. ఇప్పటికే ఎన్యుమరేటర్లను గుర్తించామని, వారికి త్వరలోనే శిక్షణ ఇచ్చి అధికారుల సమన్వయంతో ప్రక్రియను విజయవంతం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం**

మంచిర్యాల జిల్లా /నస్పూర్ /ఏప్రిల్ 13 /అక్షరం న్యూస్–

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అధికారులను ఆదేశించారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని బాధితుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య (స్థానిక సంస్థలు), శ్రీనివాస్ రావు (రెవెన్యూ - ఇంచార్జ్) లతో కలిసి కలెక్టర్ అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

### ప్రజావాణిలో అందిన ప్రధాన వినతులు:

భూ సమస్యలు: కన్నేపల్లి మండలం కొత్తపల్లికి చెందిన దుర్గం సంతోష్, తమ పూర్వీకుల భూమి అక్రమంగా పట్టా అయిందని ఫిర్యాదు చేశారు. అలాగే లక్షెట్టిపేట, కాజీపేట, చెన్నూర్, మందమర్రి మండలాల నుండి భూ రికార్డుల సవరణ, పట్టాల రద్దు, మరియు అక్రమ నిర్మాణాలపై పలువురు బాధితులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

### ఆక్రమణల నిరోధం:

బెల్లంపల్లి డంపింగ్ యార్డ్ స్థల కబ్జా విషయంలో హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని మాజీ కోఆప్షన్ సభ్యుడు అన్వర్ ఖాన్ కోరారు.

ఉపాధి - ఆవాసం: చెన్నూర్ మండలానికి చెందిన వికలాంగురాలు, వితంతువు సంధ్య తనకు ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని అభ్యర్థించారు.

### కలెక్టర్ ఆదేశాలు:

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 60 దరఖాస్తులు అందాయని తెలిపారు. వీటిని ఆయా శాఖల



అధికారులు సమన్వయంతో పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం వహించకుండా దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ ను కలిసిన దళిత సంఘాల నాయకులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -13(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం ఏ ఫారుక్ ను ముస్తాబాద్ మండల అంబేద్కర్ దళిత సంఘాల అధ్యక్షులు కాంపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను స శాలువాతో సత్కరించారు. మంగళవారం జరిగే భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో కాంపల్లి శ్రీనివాస్,

కొమ్ము బాలయ్య, మాదాసు అనిల్, సౌళ్ళ క్రాంతికుమార్, యరేటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి మైనారిటీకళాశాలవిద్యార్థులను సన్మానించిన కలెక్టర్



కామారెడ్డి /ఏప్రిల్ 13/అక్షరం న్యూస్:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మై నారిటీ గురుకుల బాలుర జూనియర్ కళా శాల విద్యార్థులు, ఇటీవలవిడుదలైన ఇం టర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితా ల్లో అద్భుతమైన ఫలితాలను సాధించారు .ద్వితీయ సంవత్సరం విద్యార్థులు100 శా తం ఫలితాలు సాధించారు. దీంతోపాటు రా ష్ట్రస్థాయిలో5 ర్యాంకులనుకూడా కళాశాల విద్యార్థులు సొంతంచేసుకున్నారు. ప్రథమ సంవత్సరంబైపిసిలోసాత్విక్ 437/440 మార్కులుపొందిస్టేట్ 3వ ర్యాంకునుసాధించాడు శ్రీ హర్షిత్ 435/440 మార్కులతో స్టే ట్ 5వ ర్యాంకును,ఎంపీసీ నుండి బాల్ సిం గ్ 465/470 మార్కులతో స్టేట్5వ ర్యాంకు ను సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్స రం విద్యార్థుల్లో బైపీసీ నుండిమహమ్మద్ యాసిన్ 994/1000 మార్కులతో స్టేట్ 3 వ ర్యాంకును సాధించగా ఎంపీసీ నుండి రామ్ చరణ్ 989/ 100 0 మార్కులతో స్టేట్ 8వర్యాంకునుసాధిం చారు. ఈ సంద ర్భంగా రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి న విద్యార్థులను కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కలెక్టర్ కార్యాలయంలో సన్మానిం చారు ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు నోడ ల్ ఆఫీసర్ షేక్ సలాం, మైనారిటీ కళాశాల ప్రిన్సిపల్ ఇంతియాజ్ అలీవిద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్యాలయంలో రోడ్డు భద్రత వారోత్సవాలు



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 13(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుంపుల మరియు పోత్కపల్లి గ్రామాలలో సర్పంచులు పంబాల సారమ్మ కొమురయ్య ఉరవకొండ సమ్మక్క వినయ్ అధ్యక్షతతో ప్రగతి నివేదిక కార్యక్రమం భాగంగా రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్సై దికొండ రమేష్ రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించారు ఎస్సై దికొండ రమేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీల్ నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాధని, ప్రతి వాహనానికి పొల్యూషన్, ఇన్సూరెన్స్, రోడ్ ట్యాక్స్ తప్పనిసరిగా ఉండాలని, లైసన్స్ లేనిదె వాహనాలు నడపరాధని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాధనిపట్టుబడితే ఇచ్చిన యెడల తల్లి తండ్రులే బాధ్యత వహించాలని, పాదాచారులకు, సైకిల్ నడిపే వారికి దారి ఇవ్వాలని, ఎవరైనా ప్రమాద శాత్తు పడిపోయి స్పృహలో లేకపోతే సి అర్ పి చేయాలని సూచించారుగుంపుల మరియు పోత్కపల్లి గ్రామపంచాయతీల నుండి 7 గురు సభ్యుల తో కమిటి ఏర్పాటు చేయడం జరిగింది ఒక అంగన్వాడీ టీచర్, ఒక ఆశా వర్కర్, యువత నుండి ముగ్గురు, ఒక రిటైర్డ్ టీచర్, ఒక మహిళా తో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు మరియు గ్రామ ప్రజలతో ప్రమాణం చేపించారుఈ కార్యక్రమంలో సర్పంచ్లతోపాటు ఉపసర్పంచల ఫోరం అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ మరియు వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి తోపాటు ప్రజలు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు



## ఆసరా పెన్షన్లను నిలిపివేస్తున్న బ్యాంకర్లపై చర్యలు తీసుకోవాలి

- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



చొప్పదండి/ కరీంనగర్,ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్ )

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిదారుల ఆసరా పెన్షన్లను నిలిపివేస్తున్న బ్యాంకర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణతో కలిసి ఆయన కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

కుటుంబ సభ్యుల అప్పులకు పెన్షనర్ల బాధ్యత ఏంటి?

ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ బ్యాంకర్ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు:కుటుంబ సభ్యుల పేరు మీద ఉన్న రుణాలను పెన్షనర్ల ఖాతాలకు బదిలీ చేయడం నిబంధనలకు విరుద్ధం. ఆసరా పెన్షన్ దారులు ఇతర కుటుంబ సభ్యులు తీసుకున్న లోన్లకు పెన్షనర్లను బాధ్యులను చేస్తూ వారి ఖాతాలను 'ఫ్రీజ్' చేయడం అన్యాయం.దీనివల్ల వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కనీసం మందులు, ఆహారం కొనుక్కోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

కలెక్టర్ సానుకూల స్పందన -- పెన్షనర్లకు ఊరట:

సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించారు. జిల్లావ్యాప్తంగా బ్యాంకర్లు నిలిపివేసిన పెన్షన్ ఖాతాలను గుర్తించి, వాటిని వెంటనే పునరుద్ధరించడానికి ప్రత్యేక 'డ్రైవ్' నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్ ఖాతాలను నిలిపివేయవద్దని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు.వేలాది మందికి లబ్ధిబీజేపీ నాయకుల చొరవతో కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడంతో, కరీంనగర్ జిల్లావ్యాప్తంగా నిలిచిపోయిన వేలాది మంది పెన్షన్లు తిరిగి పంపిణీ కానున్నాయి.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా ముందస్తు అంబేద్కర్ జయంతి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -13(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ముందస్తూ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి నిమ్మరాజిరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ...ఈ సందర్బంగా . విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని మండల విద్యాధికారి తెలిపారు.డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, ముఖ్యంగా విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారుఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## స్వర్గీయ శ్రీపాద రావు సేవలు మరువలేనివిలి



ఓదెల/పెద్దపల్లి ఏప్రిల్ 13(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ సమీపంలో స్వర్గీయ శ్రీపాద రావు 27వ వర్ధంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఘనంగా నివాళు లు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుమూల మంథని ప్రాంతంలోని ధన్వాడ గ్రామంలో జన్మించిన శ్రీపాద రావు ధన్వాడ సర్పంచ్‌గా, మంథని సమితి అధ్యక్షుడిగా, మంథని ఎమ్మెల్యేగా ప్రజలకు విశేష సేవలు అందించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా పనిచేసి ఆ పదవికి వన్నె తెచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు.

చిన్న పెద్ద తేడా లేకుండా అందరితో కలివిడిగా మెలుగుతూ, అజాతశత్రువుగా పేరు గాంచిన వ్యక్తిగా శ్రీపాద రావు గారు నిలిచారని అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు.

శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి ఆయనకు ఘన నివాళులు అర్పించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జంగం కొమురయ్య, ఆముల భిక్షపతి, సతురి రాజేశం, శంకరయ్య, ఎర్రయ్య, రజినీకాంత్, సత్తయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు...

# ప్రతి ఒక్కరూ బాధ్యతతో ప్రవర్తిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చు

- సురక్షిత, రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించవచ్చు
- చొప్పదండి సబ్ ఇన్స్పెక్టర్ నరేష్ రెడ్డి



చోప్పదండీ /కరీంనగర్, ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్ )

వాహదారులు సురక్షిత ప్రయాణం తో ప్రాణాలతో ఇంటికి చేరుకోవాలి అని రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లొ భాగంగా అరైవ్ లైవ్ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి పట్టణంతోపాటు, మండల పరిధిలోని 10 గ్రామాల్లో పోలీస్ శాఖ, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు . రుక్మాపూర్ గ్రామంలో ఎస్సై నరేష్ రెడ్డి, ఎంపీడీవో ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో ఎస్సై నరేష్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్, మునిసిపల్ చైర్మన్ హాజరయ్యారు. అన్ని గ్రామాల్లో సర్పంచులు, వార్డు మెంబర్లు, ఏఎన్ఎమ్ లు, అంగన్వాడీ సిబ్బంది తో పాటు గ్రామస్తులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామాల వారీగా గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలు, యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.పోలీసు వారు మాట్లాడుతూ వాహన దారులు విదిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి డాక్యూమెంట్స్ కలిగి ఉండాలని, ట్రిపుల్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయరాదని, తల్లిదండ్రులు మైనర్లు అయిన తమ పిల్లలకు వాహనాలు అప్పగించవద్దని తెలియజేశారు అనంతరం రోడ్ భద్రతా ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు ప్రజాప్రతినిధులు, ప్రజలు ,యువత అందరితో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని, మిగతా వారితో పాటించేలా చేస్తామని ప్రమాద రహిత ప్రాంతంగా ఏర్పాటుకు తమ వంతు కృషి తప్పక చేస్తామని ప్రతిజ్ఞ చేసారు.చొప్పదండి పట్టణం తో పాటు 10 గ్రామాలైన రుక్మపూర్, చాకుంట, కొలిమికుంట, కాట్నపల్లి, గుమ్లాపూర్, ఆర్నకొండ, రాగంపేట్, చిట్యాలపల్లి, భూపాలపట్నం, వెదురుగట్ట గ్రామాలలో రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమంలు జరిగాయి.



## నిషేధిత అల్ప్రోఫ్రాజోలం పట్టివేత. ఇద్దరు నిందితుల అరెస్టు. రిమాండ్ కు తరలింపు

- ఫరారిలో ప్రధాన నిందితుడు.
- 101 గ్రాముల ఆల్ప్రాఫోజోలం స్వాధీనం.
- 24 గంటల్లోపే కేసును చేదించిన పోలీసులు. పోలీసు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.
- వివరాలు వెల్లడించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి.



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 13/అక్షరంన్యూస్: గుట్టుచప్పుడు కాకుండా ని షేధిత అల్ప్రజోలం సరఫరా చేస్తున్న ము ఠా గుట్టు రట్టయింది. నకిలీ కల్లు తయారీకి వాడే అల్ప్రాజోలం సరఫరా చేసే ముఠాను పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వారి వద్ద నుండి101 గ్రాముల అల్ప్రాజోలం స్వా ధీనం చేసుకొనిఇద్దరునిందితులను అరెస్టు చేశారు.ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి తెలిపిన వి వరాల ప్రకారం, ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోనికొత్తపల్లిగ్రామానికి చెందినప్రధాననింది తుడు పులిరమేష్, తనవద్ద ఉన్నఅల్ప్రాజో లం అమ్మడానికి తన స్నేహితుడైన గండి మాసానిపేటలోని వడ్డెర కాలనీకి చెందినఒ ల్లెపురమేష్, హసన్ పల్లిగ్రామానికి చెంది న మధ్యవర్తి అనిల్ కుమార్ తో కలిసి పథ కాన్నిరచించాడు.నిషేధిత అల్ప్రోఫోజోలంను తిమ్మాపూర్ గ్రామానికిచెందిన చేపర్తి ఈశ్వ ర్ గౌడ్ కు అమ్మేలా ఒప్పందం కుదుర్చుకు న్నాడు. వారిమధ్య జరిగినఒప్పందం ప్రకా రం పులి రమేష్ అనిల్ కుమార్ కు 5000 ఇస్తానని ఆశ చూపి,ముందుగా2000రూ పాయలను నగదుగాచెల్లించాడు.ఇందులో భాగంగా ఈనెల11నసాయంత్రం పులిరమే ష్ సూచించిన ప్రకారం, అనిల్ కుమార్ త న బజాజ్ సిటి100ద్విచక్రవాహనంపై గండి మాసానిపేటలోని వడ్డెర కాలనీకిచెందిన ఒ ల్లేపురమేష్ ఇంటికివెళ్ళాడు.ఒల్లెపు రమేష్ ఇంట్లోఎలక్ట్రానిక్ యంత్రంతో తూకం చేసి సిద్ధంగా ఉంచిన 101గ్రాములఅల్ప్రాజోలం ప్యాకెట్ ను తీసుకొని కొనుగోలుదారుడికి నమూనా చూపించేందుకు బయలుదేరాడు. విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, గండిమాసానిపేట గే ట్ జీవధాన్ హాస్పిటల్ దగ్గర వలపన్ని నిం దితుడిని పట్టుకున్నారు. అతనిని విచారిం చగా ఆయన ఇచ్చిన సమాచారంతో ఒల్లె పు రమేష్ ను కూడాఅదుపులోకితీసుకు న్నారు. ప్రస్తుతం ప్రధాననిందితుడైన పులి రమేష్ పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని త్వరలోనే పట్టుకుంటామ ని సీఐ తెలిపారు.పోలీసులుతెలిపిన నింది తుల వివరాలు పులి రమేష్ ఏ1, కొత్తపల్లి గ్రామం.అనిల్ కుమార్ ఏ 2, హసన్ పల్లి గ్రామం. ఒల్లెపు రమేష్ ఏ3, వడ్డెరకాలనీ గండి మాసానిపేట గ్రామం. ఈ కేసును జి ల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎ ల్లారెడ్డి డిఎస్ పి ఎస్ శ్రీనివాస్, పర్యవేక్షణ లో సిఐ రాజారెడ్డి, పట్టణ ఎస్సై మహేష్, పోలీసు సిబ్బందితో కలిసి చాకచక్యంగా స మర్థవంతంగా 24 గంటలలోపే చేదించినం దుకుజిల్లా ఎస్పీరాజేష్ చంద్రపోలీస్ సిబ్బం దిని అభినందించారు

## ముస్తాబాద్ నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం ఏ. పారూక్

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -13(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల తహసీల్దార్‌గా ఎం ఏఫారుక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇల్లంతకుంట మండల కేంద్రములో తహసీల్దార్ గా ఆయన బదిలీపై ముస్తాబాద్ వచ్చారు. ఇక్కడ పనిచేసిన బి రాంచంద్రం సూపర్ డెంట్ కలెక్టరేట్ హెడ్ అండ్ ఐగా డిప్యూటీషన్ పై బదిలీఅయ్యారు.ఈ సందర్భంగా నూతన ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన తహసీల్దార్ కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు

## కొలిమికుంట ఒకటవ అంగన్వాడీ కేంద్రం లో పోషణ పక్వాడ్ కార్యక్రమం



చొప్పదండి /కరీంనగర్,ఏప్రిల్ 13 (అక్షరం న్యూస్ )

కొలిమికుంట లోని ఒకటవ అంగన్వాడి సెంటర్లో పోషణ పక్వాడ్ కార్యక్రమం జరిగింది. ఈయొక్క కార్యక్రమంకి గ్రామ సర్పంచ్ చొక్కల తిరుపతి,ఐసిడిఎస్ సూపర్వైజర్,వార్డ్ సభ్యులు ఏఎన్ఎం,ఆశ వర్కర్,అంగన్వాడి టీచర్ బి మల్లేశ్వరి, ఆయా,తల్లులు హాజరైనారు ఈ ప్రోగ్రాంలో అమ్మమ్మ నాన్నమ్మ కథలు పిల్లలతో చెప్పించడం,యూనిఫామ్స్ ఇవ్వడం జరిగింది

## తెర్లుమద్ది గ్రామంలోలో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -13(అక్షరం న్యూస్ )

ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎన్ పి డి సి ఎల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమం ఈ నెల 4వ తేదీన తెర్లుమద్ది గ్రామంలో జరిగిన నేపథ్యంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఆపరేషన్ ఎస్ఈ భిక్షపతి, డీఈ అశోక్, ఏఈ విష్ణు తేజ గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.గ్రామంలో దీర్ఘకాలంగాతీ కొనసాగుతున్న లో వోల్టేజ్ సమస్యపై సర్పంచ్ బైతిదుర్గమ్మ అధికారులకు వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు. కురుమవాడలో ఒక సింగిల్ ఫేజ్ డీటీ ఆర్ , పల్లె దవాఖాన సమీపంలో ఒక డీటీ ఆర్ , హనుమాన్ గుడి వద్ద మరో డీటీ ఆర్ ఏర్పాటు చేసి లో వోల్టేజ్ సమస్యను సమర్ధవంతంగా పరిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు విద్యుత్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఈ విష్ణు తేజతో పాటు లైన్ ఇన్స్పెక్టర్ జగదీష్ , లైన్మెన్ రాంబాబు , హెల్పర్ వెంగల్ రెడ్డి, దేవేందర్ చారి పాల్గొన్నారు. అలాగే గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య-స్వామి, మామిండ్ల కనకవ్వ-శ్రీనివాస్, రైతులు హాజరయ్యారు.



## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

• పలు గ్రామాలలో 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ఎస్ ఐ గణేష్




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఏప్రిల్ -13(అక్షరం న్యూస్ )

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు కొనసాగనున్న అరైవ్ -- అలైవ్ కార్యక్రమాలను ముస్తాబాద్ మండలం లోని పలు గ్రామ లలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ లు నిర్వహించారు ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం లో సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" అనే రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా ఎస్ గణేష్ పాల్గొని మాట్లాడారు ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం నివారించాల్సిన అవసరం వంటి ముఖ్య అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు.రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం, కుటుంబాలపై పడే దుష్పరిణామాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కొన్ని రోడ్డు ప్రమాదాల బాధితులు తమ వ్యక్తిగత అనుభవాలు, ఎదుర్కొన్న కష్టాలు, మానసిక వేదనలను ప్రజలతో పంచుకుని, రోడ్డు భద్రత ఎంత ముఖ్యమో తెలియజేశారు. వారి అనుభవాలు ప్రజలపై గాఢమైన ప్రభావం చూపాయని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమం లలో అయ గ్రామాల సర్పంచ్ లు గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్ టి పి సి రామగుండంలో కాంట్రాక్ట్ కార్మికుడి మృతి -- జేపీసీ ఆందోళన,

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ రామగుండం పరిధిలో గోరఖ్‌పూర్ ప్రాజెక్టుకు చెందిన కాంట్రాక్ట్ పనుల్లో విషాద ఘటన చోటుచేసుకుంది. స్టేజ్-II, R&M-II మిల్స్ ఏరియా మెకానికల్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు తాళ్లపల్లి యాదగిరి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందినట్లు సమాచారం.సాధారణంగా విధుల్లో భాగంగా పనిచేస్తున్న సమయంలో లంచ్‌కు వెళ్లిన యాదగిరి, అనంతరం తిరిగి విధుల్లో చేరకపోవడంతో సహచరులు గమనించారు. అనంతరం అతను మృతిచెందినట్లు గుర్తించారు. ఈ ఘటన కార్మికుల్లో ఆందోళనకు దారితీసింది.ఈ నేపథ్యంలో జేఏసీ నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని తీవ్రంగా స్పందించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జేఏసీ ప్రధాన డిమాండ్లు ఇవి:మృతుడి కుటుంబానికి రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

వర్క్‌మెన్ కంపెన్సేషన్ తక్షణమే అందించాలిచీ్రూజ నుండి అదనంగా రూ.10 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలిమృతుడి కుటుంబ సభ్యుడికి ఉద్యోగం కల్పించాలిఅంత్యక్రియల ఖర్చుల కోసం రూ.50 వేలు చెల్లించాలిమృతదేహాన్ని తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలిఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జేఏసీకి చెందిన పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. చర్చల అనంతరం రాత్రి ఒప్పందం కుదిరింది. మృతుని కుటుంబంలో ఇద్దరికి ఉద్యోగాలు ఐదు లక్షల ఎక్స్రేషియా దహన క్రియలు 50 వేల రూపాయలు ఇచ్చే విధంగా ఒప్పందం కుదిరింది. ఈ చర్చల్లో జేఏసీ నాయకులు చిలుక శంకర్ లక్ష్మారెడ్డి ఎన్.శంకర్ బి చందర్ రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

•మునిసిపల్ కమిషనర్: మహేష్ కుమార్




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఏప్రిల్ 13/అక్షరంన్యూస్: ఉన్నత విద్యతోనే విద్యార్థు లకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఎల్లారె డ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ అన్నారు సోమవారంస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ, ప్రథమ సంవత్సర విద్యార్థులు ఏర్పాటుచేసినవీడ్కోలు సమా వేశానికిఆయనముఖ్యఅతిథిగాహాజర య్యారు.డిగ్రీ తర్వాత పీజీ ఉస్మానియా వి శ్వవిద్యాలయంలాంటి మంచివిద్యాలయా ల్లో సీట్లు సంపాదించిఉన్నత చదువులు చ దివి మంచి ఉద్యోగం సంపాదించి విద్యా ర్థులు జీవితంలో మంచి స్థానంలో స్థిరపడా లని సూచించారు.అనంతరంకళాశాలఅభి వృద్ధి కమిటీ మెంబర్ డిసిసి ఉపాధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో అ బ్బాయిలు అమ్మాయిలు సరి సమానమైన పోటీలో నిలుస్తున్నారని,విద్యార్థిని విద్యా ర్థులు ఇష్టంతో చదివి ఉన్నతమైన స్థానా ల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ఈ .లక్ష్మీనారాయ ణ మాట్లాడుతూకళాశాల విద్యార్థిని విద్యా ర్థులు నిత్య క్రమశిక్షణతో ఉంటూ,ప్రతిక్షణం చదువు మీద శ్రద్ధ వహిస్తూ వారి యొక్క సమయాన్ని వృధా చేయకుండా చదువు తూ పీజీ ఉద్యోగలకు సంబంధించినటు వంటి సమాచారాన్ని సేకరించడం చాలా గ ర్వకారణమని అభినందించారు.ఈకార్యక్ర మంలోమునిసిపల్ కౌన్సిలర్లు దశరథ్ స య్యద్ గఫార్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. చంద్రకాంత్, ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ వి శంకరయ్య, టి ఎస్ కే సి సమన్వ యకర్త శివకుమార్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎస్.చంద్రకాంత్ జి.రాణి, నాగనిక డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ సిద్ది రాజు,డాక్టర్ గంగారెడ్డి శశిధర్,మోహిన్ సం గీత,కిరణ్ కుమార్, స్వప్న మహిముద్, వ సంత లక్ష్మి,అధ్యాపకేతర బృందం తదిత రులు కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఆక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

• టియుడబ్ల్యూ జే (ఐ జె యు) జిల్లా అధ్య క్షుడు బండారుయాదగిరి



నర్సాపూర్/మెదక్ జిల్లా/ఏప్రిల్ 13/అక్షరం న్యూస్: అర్హులైన జర్నలిస్టులంద రికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేయాలని టీడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అన్నారు సోమవారం సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నూతన అక్రిడిటేషన్ కమిటీ సభ్యులతో కలిసి కలెక్ట ర్ బి ప్రవీణ్యను శాలువాతో సన్మానించిజి ల్లాలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు ల జారీపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం జా రీ చేసిన జీవో గురించిఆరాతీశారు.టీయూ డబ్ల్యూజే(ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి , ఫోటో జ ర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరిఫ్ లు జి ల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా బండారు యాదగిరి మా ట్లాడుతూ అర్హులందరికీ అక్రిడేషన్ కార్డు లను మంజూరు చేయాలని కోరారు. జిల్లా లో చాలా సంవత్సరాలుగా అర్హులైన వారు జర్నలిస్టులుగా ఉన్నారనిఆయన పేర్కొ న్నారు. సంగారెడ్డి పట్టణంతో పాటు నియో జకవర్గ కేంద్రాలలో మండలాల్లో అర్హులు చాలామంది ఉన్నారని తెలిపారు .జిల్లాలో ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్ మీ డియాలో ఉర్దూ ,ఇంగ్లీష్ పత్రికలలో అనేక మంది నిత్యం వార్తలు రాస్తున్నారని తెలి పారు. కేబుల్ టీవీలలో కూడా అనేక వార్త లు ప్రసారం అవుతున్నాయని వీడియో గ్రా ఫర్లు ఫోటోగ్రాఫర్లుగా చాలామంది వృత్తికి అంకితమై పని చేస్తున్నారని వివరించారు. జర్నలిజమే ప్రధాన వృత్తిగా స్వీకరించి అనే క ఆటుపోట్లను ఎదుర్కొంటున్నారని తెలి పారు. ప్రస్తుతం జర్నలిస్టులంతా దరఖాస్తు లు చేసుకుంటున్నారని. వారందరికీ ప్రభు త్వం తరఫున లభించే గుర్తింపు కార్డుగా అ క్రిడిటేషన్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఎంతమంది దరఖా స్తు చేశారనే దానిపై ఆరా తీశారు జర్నలి జం కోసం అంకితమై పనిచేస్తున్న వారి పే ర్లను ప్రతిపాదిస్తే తప్పకుండాఅర్హులైన జర్న లిస్టులకు అక్రిడిటేషన్లను అందజేస్తామని సూచించారు. సంగారెడ్డి జిల్లా యూనియ న్ తరఫున తనను ప్రతిపాదించినందుకు రాష్ట్ర అధ్యక్షుడువిరాహత్ అలీ ప్రధాన కా ర్యదర్శి రామ్ నారాయణ రాష్ట్ర ఉపాధ్య క్షుడుఎంఎ కే ఫైసల్ లకు బండారు యాద గిరి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో డిపిఆర్ఓ విజయలక్ష్మి తోపాటు సభ్య లుగా నియమితులైన యోగానంద రెడ్డి, శ్రీ ధర్, వై ప్రభాకర్, జి ప్రభాకర్,ఆరిఫ్, అక్రము ద్దీన్,మురారి , సిద్ధిక్ అహ్మద్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదు

• జిల్లా కలెక్టర్ బి ప్రవీణ్య



సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్/ఏప్రిల్ 13/అక్షరంన్యూస్: ప్రజా సమస్యల పరి ష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ బి ప్రవీణ్య అన్నారు సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్ర జావాణి కార్యక్రమంలో ప్రజలనుండి వచ్చి న మొత్తం 63 దరఖాస్తులను అత్యంత ప్రా ధాన్యంతో పరిశీలించి త్వరితగతిన పరి ష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తమ సమస్యలను నమ్మకంతో ప్ర జావాణి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువ స్తున్నారని, వాటి పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని, సంక్షేమం, రెవెన్యూ, వ్యవసాయం, గృహని ర్మాణం, మార్కెటింగ్, ఉపాధి తదితర శా ఖలకు సంబంధించిన వినతులను అధికా రులు ప్రత్యేక దృష్టితో వెంటనే చర్యలు చే పట్టాలని సూచించారు. ప్రజావాణి దరఖా స్తులపై నిర్లక్ష్యం అసలు సహించబోమని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అ ధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు శ్రీపాద పెద్దపల్లిగా నామకరణం చేయాలి

•ఏఐపిసి జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్.

•ఘనంగా దుద్దిళ్ల శ్రీపాద రావు 27వ వర్ధంతి.

పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ –:

మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావు సేవలు చిరస్మరణీయమని,ఆయన స్మృత్యర్థం పెద్దపల్లి జిల్లాకు శ్రీపాద పెద్దపల్లి జిల్లాగా నామకరణం చేయాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం దుద్దిళ్ల శ్రీపాద రావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బస్టాండ్ కూడలి బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన శ్రీపాదరావు చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి శ్రీపాద రావు చేసిన కృషి అనన్య సామాన్యమని కొనియాడారు. శ్రీపాద రావు ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ నివాళి కార్యక్రమంలో కౌన్సిలర్ మొలుగూరి కమల్, గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి ప్రసాద్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తిరుమలేశ్, జిల్లా నాయకులు కోల అనిల్, తమ్మడబోయిన రాజ్ కుమార్ యాదవ్, అరగొండ రాజ్ కుమార్, గడ్డం సాయి, మాజీ సర్పంచ్ చందా శంకర్, వెంకటేష్, విజయ్,దళిత నాయకులు సిరిసిల్ల శంకర్, ధర్గుల సతీష్, కనుకుంట్ల సదానందం, రామస్వామి, బాలసాని ప్రవీణ్ గౌడ్, ఆరే తిరుపతి, నితీష్, పూసల మధు తదితరులు పాల్గొన్నారు.



## డబ్బులు చెల్లించాలని సహారా బాధితుల ధర్నా



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ – :

మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మార్కెట్ లో ఉన్న సహారా కార్యాలయం ముందు తాము డిపాజిట్ చేసిన డబ్బులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని సోమవారం సహారా బాధితులు ఆందోళన నిర్వహించారు. సహారా ఇండియా సంస్థ లో తాము ఫిక్స్ డిపాజిట్ చేసిన డబ్బులను కాలపరిమితి దాటిపోయి 4-5 సంవత్సరాలు గడుస్తున్నా సహారా యాజమాన్యం డబ్బులు చెల్లించకపోవడానికి నిరసనగా బాధితులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డ్స్ చేత బూని నిరసన వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ మేము కట్టిన డబ్బులను వెంటనే చెల్లించాలని లేని యెడల జిల్లా వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. లక్షలాది మంది సహారా బాధితుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ఎం ఎల్ ఏ లు , రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సహారా బాధితుల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. అనంతరం సహారా ఇండియా మేనేజర్ కి మా డబ్బులు వెంటనే ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు, సహారా ఇండియా బాధితుడు గజెల్లి వెంకటయ్య, సహారా బాధితులు సి హెచ్. సంజీవ్, డి. రాజమౌళి, రామ్ నరేష్ బాబు, సి హెచ్. సంపత్, ఎస్ మధు, దుర్గం మల్లేశ్వరి, భేరి రమాదేవి, దూత లక్ష్మి , పాషా, అబేదా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్: నారాయణఖేడ్ డివి జన్ కేంద్రంలో విద్యుత్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తన పూర్తిమద్దతు తెలిపి వారికి సంఘీభావాన్ని తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోవస్తే విద్యుత్ ఉద్యో గుల కార్మికుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ప్రభుత్వములో ఎ టువంటి చలనం లేదని మండిపడ్డారు 6 రోజులుగా విద్యుత్ కార్మిక ఉద్యోగులు నా రాయణఖేడ్ పట్టణంలోని ఏడిఏ కార్యాల యం వద్ద నిరవదిక నిరాహార దీక్ష చేపడు తున్నా పట్టించుకునే నాధుడే లేడని పేర్కొ న్నారు అనంతరం ఉమ్మడి మెదక్ జిల్లా జే ఏసీ అధ్యక్షులు దుర్గ నాయక్ మాట్లాడు తూవిద్యుత్ కార్మికులన్యాయమైన డిమాం డ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్మికు లు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొ న్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి.

• ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ –:

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారత రత్న ప్రపంచా మేధావి డాక్టర్ బి.అర్ అంబెడ్కర్ 135 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ ఉత్సవ కరపత్రంను స్థానిక ఎంపీడీఓ జె. అర్ ప్రసాద్ విడుదల చేసారు. ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా అంబెడ్కర్ యువజన సంఘము జిల్లా ఉపాధ్యక్షులు కొల్లూరి రవికుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేణి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ నాగిరెడ్డి, సంఘ మార్గనిర్దేశకులు బొమ్మేన మహేష్, అక్కల శ్రీనివాస్, జాడి ప్రేంసాగర్, హరీష్ యాదవ్, గరిగే మురళి, గూడా శ్రీనివాస్, మగ్గిడి శేఖర్, గొల్ల మల్లేష్, టేకుమట్ల గురువయ్య, జాడి గంగాధర్,పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

- ఎస్సై మేడ ప్రసాద్
- మండలంలో అరైవ్-అలైవ్ కార్యక్రమాలు..



ప్రజలకు భద్రత నియమాలు అవసరం...

భద్రాద్రి కొత్తగూడెం/ బూర్గంపహాడ్/ ఏప్రిల్ 13 / అక్షరం న్యూస్ –:

రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా మండలంలో 'అరైవ్–అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బూర్గంపహాడ్ ఎస్సై మేడ ప్రసాద్ అన్నారు. అరైవ్ అంటే ఇంట్లో నుంచి ఎలా వెళ్లామో... అలైవ్ అంటే అదేవిధంగా సురక్షితంగా ఇంటికి రావడం అని వివరించారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేటి నుండి అనగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 'అరైవ్–అలైవ్' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్థానికఎస్సై మేడ ప్రసాద్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని అన్నారు, కావున ప్రజలకు అవగాహన లోపం కారణమే దీనికి నిదర్శనం అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించడం అవసరం అని, గ్రామంలో ప్రమాదాలకు నిలయంగా ఉన్న ప్రదేశాల్లో గుంతలను తాత్కాలికంగా పూడ్చి, మూలమలుపుల వద్ద పెరిగే చెట్లను వాటి పొదలను గ్రామ పంచాయతీ తరపు తొలగించాలని స్థానిక ఎస్సై మేడ ప్రసాద్ బూర్గంపహాడ్ సర్పంచ్ మందా నాగరాజు ను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందా నాగరాజు, ఉపసర్పంచ్ గుండె వెంకన్న, ట్రైని ఎస్ఐ దేవ్ సింగ్, డిప్యూటీ తహసిల్దార్ సమ్మయ్య, పంచాయతీ ఈఓ బర్ల ప్రభాకర్ గ్రామ పంచాయతీ పాలక మండలి సభ్యులు అదేవిధంగా గ్రామ పెద్దలు అడ్వకేట్ భజన సతీష్ కుమార్,యువ నాయకులు భజన ప్రసాద్ కుమార్, ఎడమకంటి సుధాకర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు, గ్రామ ప్రజలు, గ్రామ యువత, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిపురం కేజీ గ్రామంలో వెలిసిన విద్య ఆణిముత్యాలు

- ఇంటర్ ప్రథమ ద్వితీయ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు...
- విద్యార్థుల కు సన్మానం చేసిన.. గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాస్.



ఖమ్మం జిల్లా/ వైరా/ఏప్రిల్ 13 / అక్షరం న్యూస్ –:

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన విద్యార్థులు ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనపరిచారు. గ్రామంలో ఉన్న ప్రజలు కుటుంబ సభ్యులు పెద్దలు అందరూ ఆనందించి అభినందనలు తెలియజేశారు. సిరిపురం గ్రామానికి చెందిన పూజల రవి దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తూ ఉంటారు.వీరికి జన్మించిన నాగ వైష్ణవి చిన్నతనం నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివింది.చిన్నతనం నుంచే ఎన్నో కష్టాలు చూస్తున్న ఆ విద్యార్థిని ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాల్లో 465/470 మార్కులు సాధించింది.అదే గ్రామానికి చెందిన ఇంటర్ ద్వితీయ ఫలితాల్లో కూడా అద్భుతమైన మార్కులు సాధించిన విద్యార్థులు షేక్ నిఖత్ కు (971) మార్కులు కూరాకుల ఉమేష్ కు (970) మార్కులు సాధించారు. వీరందరికీ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని విద్యని నేర్పించాలి అంటూ గ్రామస్తులను కోరారు.అనంతరం గ్రామ పెద్దలు ఆ పేద కుటుంబ విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ జంగా పుష్పావతి, స్కూల్ చైర్మన్ ఇనపనూరి కృష్ణమ్మ,షేక్ లతీఫ్,గ్రామ పెద్దలు అయినాల కనకరత్నం పూజల రవి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135వ జయంతి..అజయ్ పురం గ్రామంలో బైక్ యాత్ర ప్రారంభం

అనకాపల్లి,ఏప్రిల్13 అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ అజయ్ పురం గ్రామంలో గిరిజన సంఘం., కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు.అజయ్ పరువు నుండి జోగంపేట, నేరేడు బంధ, కళ్యాణ్ లావా వరకు బైకే యాత్ర నిర్వహించడం జరిగింది. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని ఆర్టికల్ 9 షెడ్యూల్లో చేర్చాలని, నాన్ షెడ్యూల్ గిరిజన మండలాలను ఏజెన్సీ ఏరియాలో కలపాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కోరారు. రావికతం మండల కేంద్రంలో సర్వేనెంబర్ అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న చెత్తను తొలగించాలి. బాదంపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 41–లో 5–80 చెట్లు భూమిలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం దళితులకు, గిరిజలకు కేటాయించాలి బాదంపాడు రెవిన్యూ పరిధిలో సీలింగ్ భూమి చుట్టూ బౌండరీ ఏర్పాటు చేయాలని తెలిపారు. దళితులకు గిరిజనులకు పట్టాలి ఇవ్వాలి. కొత్తకోట దళిత కాలనీకి మంచినీరు సౌకర్యం కల్పించాలి. గిరిజనులు సాగులోన భూములకు, సాగకు కల్పించి, గిరిజనులకు దళితులకు రక్షణ కల్పించాలన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మోనాటరింగ్ కమిటీలో గిరిజనులకు ప్రాతినిధ్యం కల్పించాలని, జెడ్ జోగంపేట పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. నర్సీపట్నం నుండి జెడ్ జోగిపేట్ వరకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, దళితులకు గిరిజనులకు ఇచ్చిన అధిక బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన దళితులకు గిరిజనులకు నర్సీపట్నంలో ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులు ప్రారంభం





మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ –:

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులను సోమవారం అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానంద్ యాదవ్ ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు బండి సదానంద యాదవ్ మాట్లాడుతూ

23వ వార్డులోని ఊరు మందమర్రి చెరువుపై ట్యాంక్ బండ్ సుందరీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ల కృషితో మూడు కోట్ల 30 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అట్టి పనులను ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులచేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులు పూర్తయితే 24 వార్డుల్లో ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, బత్తుల తిరుపతి, మేకల రాజన్న, నాగుల దుర్గయ్య, తోట నరహరి, రామస్వామి, ఆర్ రామ్ రెడ్డి, ఆటో యూనియన్ రాంరెడ్డి, తోటరాజు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో బిపి మండల్ 44 వ వర్ధంతి



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 13/అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలో జయశంకర్ సార్ చౌరస్తాలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం బిందెశ్వర్ ప్రసాద్ మండల్ 44 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత బుర్ర ఆంజనేయులు గౌడ్ వహించగా ముఖ్య అతిథులుగా బీసీ కుల సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ, మందమర్రి పట్టణ అధ్యక్షులు చిలగన సుదర్శన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిందెశ్వర్ ప్రసాద్ భారతదేశంలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల కోసమై బీపీ మండల్ కమిషన్ భారతదేశం అంత పర్యటించి బీసీ కులాల మీద వారి ఆర్థిక స్థితిగతుల పైన విద్య ఉద్యోగాలపైన నివేదిక తయారు చేసి భారత పార్లమెంటుకు నివేదికను అందజేశారన్నారు. ఈ నివేదికలో బీసీలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో వెనుకబడిపోయారని వారికి రిజర్వేషన్లు కల్పించాలని ఈ రిజర్వేషన్లు ఆధారంగా వారి యొక్క స్థితిగతులు కూడా మార్పు వస్తానని పార్లమెంటుకు తెలియజేశారన్నారు. అందులో భాగంగానే బీసీలకు విద్య ఉద్యోగాలలో స్థానిక సంస్థలు 27% రిజర్వేషన్ అమలు చేస్తున్నారన్నారు. చట్టసభల్లో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని మండల కమిషన్ నివేదికలో తెలియజేశారన్నారు. బీసీలకు చట్టసభలల్లో రిజర్వేషన్ కల్పించడంలో పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వహిస్తున్నాయనీ ఇప్పటికైనా బీసీలకు చట్టసభలో 50% రిజర్వేషన్ కల్పించాలని పాలక పక్షానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మంకు రమేష్, వెంకటేశ్వర్ గౌడ్, మాయా తిరుపతి యాదవ్ రంజిత్ గౌడ్, రజక సంఘం నాయకులు రాములు, శంకర్ గౌడ్, బై రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలని తహసిల్దార్ కు వినతి.

- -మాదిగ హక్కుల దండోరా పట్టణ అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్.




మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ – :

మందమర్రి పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న ఎయిర్ టెల్ సెల్ టవర్ నిర్మాణమును నిలిపివేయాలని కోరుతూ సోమవారం మాదిగ హక్కుల దండోరా పట్టణ అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్ మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేసారు. సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఎయిర్ టెల్ టవర్ నిర్మాణాన్ని సింగరేణి అనుమతించడం విరమించుకోవాలన్నారు. ఉదయం గ్రౌండ్ కు వందలమంది వాకింగ్ కు జాగింగ్ కు వస్తారని ప్రజల ఆరోగ్యం కోసం ఆలోచించాలన్నారు. టవర్ నిర్మించడానికి 35 సంవత్సరాల వయసు గల చెట్లను ఇదివరకే నరికివేసి నిర్మాణం మొదలుపెట్టారన్నారు. టవర్ రేడియేషన్ వల్ల పాఠశాల పిల్లలపై అధిక దుష్ప్రభావం ఉంటుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మంగళవారం ఉదయం 9-00 గంటలకు అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ..
- ఉదయం 10-30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో



**జయంతి సభ కార్యక్రమం..**

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ / ఏప్రిల్ 13 / అక్షరం న్యూస్ –:

భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (మంగళవారం) ఉదయం 9–00 గంటలకు ఖమ్మం అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల అలంకరణ, ఉదయం 10–30 గంటలకు శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించు జయంతి సభ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ ఏప్రిల్ 13/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని మౌలాన్ కేడ్ గ్రామంలో 10 లక్షల వ్య యంతో మంజూరైన సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు సోమవారం గ్రామసర్పంచ్ పుట్లచందు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్ల తో కలిసి ప్రారంభిం చారుఈ సందర్భంగా సర్పంచ్ పుట్ల చందు మాట్లాడుతూ సిసి రోడ్డునిర్మాణానికి 10 ల క్షల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మె ల్యేకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కుడు కురుమసాయిబాబా తదితరులు గ్రా మస్తులు పాల్గొన్నారు



# ఆందోళన కరంగా వ్యవసాయ మార్కెట్ పనులు




- భవిష్యత్ లో మిర్చి పంట భారీగా వస్తే రవాణాకు ఇబ్బందులు తలెత్తే అవకాశం..
- అభివృద్ధి పనుల్లో జాప్యంతో ఇబ్బందులు పడుతున్న రైతులు..
- ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్/ ఏప్రిల్ 13 / అక్షరం న్యూస్ –:

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ పనులు ఆందోళన కరంగా సాగుతున్నాయని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాల కృష్ణ ఆరోపించారు. సోమవారం ఖమ్మం నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ త్రీ టౌన్ ప్రాంత ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.150కోట్ల వ్యయంతో అంతర్జాతీయ స్థాయిలో మోడల్ మిర్చి మార్కెట్గా తీర్చిదిద్దుతున్నామంటూ చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలిస్తే ముందస్తు ప్రణాళిక లేమితో పూర్తి వాస్తు దోషంగా జరుగుతున్నట్లుగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్మాణం చేపట్టే మార్కెట్ విషయంలో ముందుగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, రైతు సంఘాలతో సమావేశాన్ని నిర్వహించి సలహాలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. మార్కెట్ లోపలి ప్రాంగణాన్ని పెంచుతూ చుట్టూ ఉన్న రోడ్లన్నింటినీ తగ్గించడం వల్ల భవిష్యత్తుల్లో రవాణా వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులను తెచ్చి పెడుతుందన్నారు. మార్కెట్ చుట్టూ ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్లను కుంచించి 25అడుగులు ఉండేలా చేయడం అభివృద్ధి ఎలా అవుతుందో పాలకులు సమాదానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం నగరంలోని రోడ్లన్నింటినీ వెడల్పు చేస్తుంటే అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి జరిగే మార్కెట్ చుట్టు ఉన్న రోడ్లను తగ్గించడం సరైనది కాదన్నారు. భవిష్యత్తులో మార్కెట్కు పెద్ద మొత్తంగా మిర్చి తరలివస్తే మార్కెట్లోకి వాహనాలు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అంతేకాక గ్రెయిన్ మార్కెట్ ప్రధాన గేటు నుంచి లోపలి కి వెళ్లే రోడ్డును తొలగించి భారీ షెడ్లను నిర్మించడం పూర్తి వాస్తుదోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. భారీ వాహనాలు మార్కెట్ లోపలికి వెళ్లే పరిస్థితి లేకుండా ప్రస్తుత మార్కెట్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. త్రీటౌన్ ప్రాంతానికి గుండెకాయ లాంటి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిని ప్రణాళిక లేమితో చేపట్టి రూ.కోట్ల ప్రజాధనాన్ని వృథా చేయడం బాధాకరమన్నారు. సంక్రాంతి నాటికే మోడల్ మార్కెట్ పనులు పూర్తి చేసి రైతులకు అప్పగిస్తామని చెప్పిన అధికారులు.. ఆ దిశగా పనులు ముగించకపోవడం మార్కెట్ లో పనులు జరిగే తీరు ను తెలియ జెస్తుందన్నారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్లో లో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉందని.. మోడల్ మార్కెట్ పనులు పూర్తయ్యే నాటికి అంతర్జాతీయ స్థాయి మార్కెట్కు తగినట్లుగా ఉద్యోగుల నియామకం చేపట్టాలని కోరారు.అంతేకాక అంతర్జాతీయ మిర్చి హబ్ గా తయ్యారయ్యే మార్కెట్ కు అనుగుణంగా రైతులకు అవసరమైన సౌకర్యాలను సైతం సమకూర్చాలన్నారు. ప్రభుత్వమే కోల్డ్ స్టోరేజీ, గోదాముల నిర్మాణం చేపట్టి రైతులు ఉచితంగా పంటలను దాచుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రూ.4కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన షెడ్లఆనవాళ్లు లేకుండా చేసిన అధికారులు, వాటికి వేలం వేసిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ పసుమర్తి రామ్మోహన్రావు బిఆర్ఎస్ నాయకులు కస్తూరి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# నిబద్ధతగల మార్క్సిస్ట్ మన్నేపల్లి అప్పారావు



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్–:

విభక్తత గల మార్క్సిస్ట్ మల్లేపల్లి అప్పారావు అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, అన్నారు, ఆదివారం రాత్రి మన్నేపల్లి రామారావు అధ్యక్షతన, అప్పారావు మూడవ సంవత్సర సూస్మరణ సభ నిర్వహించారు, ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన పనిని ఎన్ని ఆటుపోట్లు వచ్చిన పూర్తి చేసే వరకు విశ్రమించని మార్బిస్ట్ మన్నేపల్లి అప్పారావు అన్నారు, మన్నేపల్లి అప్పారావు వర్ధంతి సభ మన్నేపల్లి రామారావు అధ్యక్షతన ఆదివారం రాత్రినిర్వహించారు తమ్మినేని పాదయాత్ర సమయంలో మండల ఇన్చార్జిగా వ్యవహరించి పాదయాత్ర విజయవంతం అయ్యేందుకు తినలేని కృషి చేశారన్నారు, పేద బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు, ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి అయినాలా రామలింగేశ్వర రావు, చల్ల నాగేశ్వరరావు దేవ బత్తిని రాజారావు, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలకు పట్టం కట్టాలి !

హైదరాబాద్, ఏప్రిల్ 13 అంబేడ్కర్ మహాశయుడు ఈ దేశం గురించి గొప్పగా కలలు కన్నారు. తన దేశాన్ని ఉన్నతంగా చూడాలను కున్నారు. అస్పృశ్యతను పూర్తిగా నిర్మూలించడంతో పాటు, అందరికీ విద్య దక్కాలన్న ఆశయం ఆయనది.

న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ.. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్. దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధి కారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. వివిధ రకాల భాషలు, ఆచారాలు, మతాలూ ఉన్నటువంటి ఈ దేశంలో ఆయన ముందు చూపుతో రాసిన రాజ్యాంగం అనుసరించి ఇప్పుడు మన దేశం నడుస్తుంది అంటే ఆయన గొప్పతనం ఏంటో అర్థం అవుతుంది. ఆయన కేవలం దళితుల కోసమో లేక వాళ్ళ రిజర్వేషన్ ల కోసమో మాత్రమే కృషి చేయలేదు. ఆడవాళ్ళకి మగవాళ్ళకి సమానమైన జీతాలు ఉండాలని, ఆడవాళ్ళకి ప్రెగ్నెన్సీ టైం లో లీవ్స్ ఇవ్వాలని, పని గంటల సమయాన్ని 12 నుండి 8 గంటలు చేయాలనీ, స్త్రీలకూ ఆస్తి హక్కు ఇవ్వాలని ఇలా ఎన్నో అంశాలలో ఈయన కృషి చేసారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని యావత్ భారతావని ఆయన ఆశయాలపై ఇప్పటికైనా అధ్యయనం చేయాలి. ఎంతసేపు అంబేద్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టడం, సభలు పెట్టడం కాదు. ఆయన దేశానికి అందించిన విలువైన సూచనలు పాటించలి. ఆయన కోరుకున్న సమాజం కోసం పాలకులు ఆలోచన చేయాలి. అందుకు నడుం బిగించాలి. జయంతి సభల్లో ఉపన్యాసాలు ఇవ్వడం మానాలి. ఒకానొక సమయంలో అంటరానితనం పేరు తో అట్టడుగు వర్గాల ప్రజల పరిస్థితి ఏవిధంగా ఉండేదన్నది ఆయన జీవితమే పెద్ద ఉదాహరణ. అప్పటి వరకు మూగ బోయిన అణగారిన ప్రజలకు గొంతుకయ్యాడు. అయితే కొందరు రాజకీయంగా ఆయనను ఎదగకుండా చేశారు. స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ బదులు అండేబ్కర్‌ను ప్రధానిని చేసివుంటే మనదేశ రాత మరోలా ఉండేది. కానీ నెహ్రూ, గాంధీల కుట్రలకు ఆయన బలయ్యారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆర్థిక నిపుణుడు, దళితో ద్ధారకుడు, మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి, ఇలా ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే. అందుకే నేమో ఆయనను ఆనాటి నేతలు దూరం పెట్టారు. ఈనాటి నేతలు విగ్రహాలు పెట్టి, కేవలం చెక్క భజనలు చేస్తున్నారు. కానీ ఆయన స్వప్నించిన భారతాన్ని ఆవిష్కృతం చేసే ప్రయత్నాలు చేయడం లేదు. 1891 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన రాంజీ మాలోజి సక్పాల్ ,భీమాబాయ్ దంపతులకు మధ్యప్రదేశ్ లోని మావ్ గ్రామంలో మహర్ కులంలో అంబేద్కర్ జన్మించారు. అప్పట్లో ఈ కులం వారిని అంటరానివారిగా పరిగణించేవారు. దళితుడు అనే కారణంతో ఈయన చిన్న వయసు నుండే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. చిన్నప్పుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి వేరే ఊరుకి నడిచి వెళ్తుంటే బాగా దాహం వేయడంతో దగ్గరలో ఉన్న ఒక ఇంటికి వెళ్లి తాగడానికి నీటిని అడిగితే అంబేద్కర్ మహర్ కులానికి చెందిన వారు అని తెలిసి నీళ్లు ఇవ్వకపోగా, పక్కనే ఉన్న మురికి గుంటలో నీటిని తాగమని తిట్టి పంపించారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఇలాంటి అనేక అవమానాలను అంబేద్కర్ ఎదుర్కొన్నారు. అందుకే ఇలాంటి వ్యవస్తను నిరసించాడు. అలాగని మిగతా కులాల వారిని ఏనాడూ ఆయన ఈసడించుకోలేదు. ఇది వ్యవస్తాగతమైన లోపంగా గుర్తించారు. తన ఆలోచనలను రాజ్యాంగ రచనలో చూపారు. భారత దేశం ఉన్నతంగా ఉండాని కోరుకున్నాడు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పారు. కానీ వారెవ్వరూ అంబేద్కర్‌ను లెక్కచేయలేదంటే, ఆయన పట్ల వారికి గల ప్రేమానురాగాలు ఏపాటివో వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అమెరికాలో మొదటి సారిగా అంబేద్కర్ స్వేచ్ఛ అంటే ఏంటో చూసారు. అప్పుడు భారత దేశంలో ఉన్నట్టుగా కుల, జాతి వివక్షత లేదు. అందరికి సమానమైన గౌరవం, అవకాశాలు దక్కేవి. 1917 లో అంబేద్కర్ వెనక్కి వచ్చి ఒప్పందం ప్రకారం బరోడా సంస్థానంలో రక్షణశాఖలో ఉద్యోగంలో చేరారు.క్కడ ఆయనకి ఒక గొప్ప అధికారిగా ఉద్యోగం దక్కింది కానీ ఈయన నిమ్న కులస్తుడు కావడంతో ఆయన కింద ఉండే ఉద్యోగులు కూడా ఆయనని గౌరవించే వారు కాదు. ఏదైనా ఒక ఫైల్ ఇవ్వాలంటే దూరం నుండే ఆయన టేబుల్ మీదకు విసిరేసేవారు. చదవాలన్న, పని చేయాలన్న, ఉండడానికి ఇల్లు కావాలన్నా, చివరికి నీళ్లు తాగాలన్న కూడా కులం అడ్డు వచ్చేది. ఉద్యోగం చేసుకుంటూనే 1927 నుండి అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం మొదలు పెట్టాడు. ఇలా మహద్ లో దళితుల మహా సభని ఏర్పాటు చేసారు. దేశంలో నలుమూలల నుండి కొన్ని వేళ మంది దళితులు ఆ సభకు హాజరయ్యారు. అప్పటివరకు దళితులు మహద్ లోని చెరువులో నీటిని తాగడానికి అనుమతి ఉండేది కాదు. కానీ అంబేద్కర్ ఆ సభలో దానికి వ్యతిరేకంగా పోరాడి ఆ చెరువులో నీటిని తాగడానికి అనుమతి వచ్చేలా చేసారు.

# ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలు







- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ అవగాహనంతో అప్రమత్తంగా ఉండాలి..
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రోడ్డు భద్రత వార్షికోత్సవాల వాల్ పోస్టర్లు, కరపత్రాలను అవిష్కరించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్

ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యమని, రోడ్డు భద్రతపై అప్రమత్తత అవసరమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు 99 రోజుల ప్రజాపాలన –– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తోన్న అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల వాల్ పోస్టర్లు, కరపత్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. టూ వీలర్ వాహనదారులు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదు అని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం వలన ఇతరులకు కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం, ట్రాఫిక్ నిబంధనల పట్ల బాధ్యతాయుత ప్రవర్తనను అలవరచడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణ నష్టాన్ని నివారించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఇన్చార్జి డిటిఓ జే. శ్రీనివాసరావు, ఆర్టిఏ నెంబర్జి. వెంకన్న, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్, సుమలత, కానిస్టేబుల్ సుమలత, హోంగార్డు ప్రభాకర్, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలి

- తల్లాడ ఎస్సై ఎన్ వెంకటకృష్ణ.






ఖమ్మం జిల్లా /తల్లాడ/ ఏప్రిల్ 13 / అక్షరం న్యూస్ –:ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని తల్లాడ ఎస్సై ఎన్ వెంకటకృష్ణ అన్నారు.రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో

తల్లాడ మండల మండల వ్యాప్తంగా అదేవిధంగా తల్లాడ రైతు వేదిక లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకటకృష్ణ తాసిల్దార్ టి. కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్ రాజు మాట్లాడుతూ.. ప్రస్తుతం మండలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. – ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

- చరిత్రాత్మక చట్టానికి రేపటితో ఏడాది పూర్తి..
- ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన ..
- 70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్..
- 3.80 లక్షల మందికి పాస్‌బుక్‌లు జారీ ..
- పాతసర్వే పద్ధతులకు స్వస్తి - రోవర్లతో సర్వే.
- ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్..



ఖమ్మం జిల్లా/ ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ –:

ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. “నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయ, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత .. పోలీస్ కమిషనర్



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ / ఏప్రిల్ 13 / అక్షరం న్యూస్ –:

రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ‘అరైవ్ అలైవ్’ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. – ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై “నెమ్మదిగా నడపండి” అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, విద్యుత్ శాఖ (ఏఈ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహనతో అప్రమత్తంగా ఉండాలి






- వైరా ఏసిపి సారంగపాణి
- ప్రజా పాలన ప్రగతి ప్రాణానిక రోడ్డు భద్రత వారోత్సవాల
- వాల్ పోస్టర్లు కరపత్రాలను ఆవిష్కరించిన..
- ఏసిపి సారంగపాణి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్
- వి.వి వెంకటరమణ

ఖమ్మం జిల్లా /వైరా/ ఏప్రిల్ 13 / అక్షరం న్యూస్ –:

నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైరా ఏసిపి సారంగపాణి పిలుపునిచ్చారు, సోమవారం వైరా ఏసిపి కార్యాలయం నందు 99 రోజుల ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ – అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల వాల్ పోస్టర్లు, కరపత్రాలను వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి.వి వెంకటరమణ ఆధ్వర్యంలోవైరా ఏసిపి సారంగపాణి చేతుల మీదగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఏసిపి సారంగపాణి మాట్లాడుతూ, వాహన చోదకులు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, గుట్కా, మత్తు పదార్థాలు సేవించి వాహనాలను నడపొద్దు అన్నారు, వేగంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు తావు ఇవ్వద్దన్నారు, నియమ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు, వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి.వి వెంకటరమణ మాట్లాడుతూ.. వాహనదారులు తమ వాహనాలను ఫిట్నెస్ గా ఉంచుకోవాలని, ఇన్సూరెన్స్ తదితర పేపర్లు గడువు ముగియక ముందే రెన్యువల్ చేయించుకోవాలని, వాహనాలను అతివేగంగా నడపవద్దని 108 అత్యవసర వాహనాలకు సైడ్ ఇవ్వాలని, ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే వారికి సహకరించేందుకు కృషి చేయాలి అన్నారు, దగ్గర్లోని పోలీస్ స్టేషన్ 108 వాహనాలకు సమాచారం అందివ్వాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు ఆలీ, సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి, పవన్ కుమార్,, వైరా యూనిట్ కార్యాలయ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.



# పేద మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.
- మహిళల ఆదాయం పెరిగితేనే కుటుంబ సంక్షేమం సాధ్యం..
- ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం ద్వారా పేదలకు భరోసా..
- అంగన్వాడీ సేవలు నిబద్ధతతో నిర్వహించాలి.. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధం..
- గురుకుల విద్యతో పేదరికానికి చెక్ -- ప్రతి పిల్లవాడికి నాణ్యమైన భవిష్యత్..
- క్యాంపు కార్యాలయంలో 500 కుట్టుమిషన్లు, టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్ల పంపిణీ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ / ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ –:

పేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. సోమవారం ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో 500 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేయడంతో పాటు, టీఎన్జీవో ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మహిళల సాధికారత కుటుంబ సంక్షేమానికి అత్యంత అవసరమని అన్నారు. పేదరికం నుండి బయటకు తీసుకురావాలంటే మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయం సంపాదించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల నుంచి 23 వేల కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యంపై ప్రభుత్వం 10 వేల కోట్ల వ్యయం చేస్తోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఖమ్మం నగరంలో ఇప్పటికే 2500 ఇళ్లు మంజూరు చేయగా, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 22 వేల కోట్ల వ్యయంతో కార్యక్రమం అమలు జరుగుతోందని, వచ్చే ఏడాది మరో 3500 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. పేద ప్రజలు కూడా నాణ్యమైన ఆహారం తీసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం 14 వేల కోట్లతో సన్నబియ్యం పంపిణీ చేస్తోందని, గతంలో ఈ ప్రయోజనం మధ్యవర్తులకు మాత్రమే చేరేదని, ప్రస్తుతం నేరుగా ప్రజలకు అందిస్తున్నామని మంత్రి అన్నారు. రైతులు, యువత, కూలీలు ప్రతి వర్గం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందుతున్నారని మంత్రి తెలిపారు. ముఖ్యంగా మైనారిటీ పిల్లలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలన్నారు. గురుకుల పాఠశాలల్లో 3 వేల మంది విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పించగా, ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం సంవత్సరానికి సుమారు 1.5 లక్షలు వెచ్చిస్తోందని చెప్పారు. మన పిల్లలు విద్యను అభ్యసిస్తేనే పేదరికం నుండి బయటపడగలమని, నాణ్యమైన విద్య పొందిన పిల్లలు భవిష్యత్తులో ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు సాధించి కుటుంబానికి గౌరవం, ఆనందం తీసుకొస్తారని మంత్రి తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు సెల్ ఫోన్ పంపిణి వద్ద ప్రత్యేకంగా మాట్లాడిన మంత్రి తాను గతంలో అంగన్వాడీ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో రెండు సార్లు వేతనాలను పెంచినట్లు గుర్తుచేశారు. అంగన్వాడీ టీచర్లు పేద ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం పొందారని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న అసౌకర్యాల పేరుతో ర్యాలీలు చేయకుండా నిబద్ధతతో పనిచేయాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు.

అంగన్వాడీ టీచర్లకు అందజేసిన సెల్‌ఫోన్లు ప్రజలకు సేవలందించేందుకు సమర్థంగా ఉపయోగించుకోవాలని మంత్రి సూచించారు. సెల్‌ఫోన్ల ద్వారా అంగన్వాడీ సేవలపై పూర్తి స్థాయి పర్యవేక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు కొత్త భవనాలు మంజూరు చేసినట్లు, వాటిని అన్ని సౌకర్యాలతో త్వరగా పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. అనంతరం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వద్ద ఖమ్మం నగరపాలక సంస్థ చే కొనుగోలు చేసిన 3 రహదారి ఊడ్చే యంత్రాలను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.









# రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత పోలీస్ కమిషనర్




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ / ఏప్రిల్ 13 / అక్షరం న్యూస్ –:
రోడ్డు భద్రత, సురక్షితమైనా ప్రయాణం అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజలను సమాయత్వం చేసేందుకు ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ విభాగాలు చెందిన అధికారులు ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో ఖమ్మం రూరల్ మండలం, వరంగల్ క్రాస్ రోడ్డులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. కార్లు, ఇతర నాలుగు చక్రాల వాహనాలు డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్ బెల్టులు ధరించాలన్నారు. – ఎడమ వైపు నుండి ఓవర్‌టేక్ చేయడం నిబంధన విరుద్ధమని, ఓవర్‌టేక్ కేవలం కుడి వైపు నుండి మాత్రమే చేయాలన్నారు. భారీ వాహనాలు, నెమ్మదిగా వెళ్లే వాహనాలు ఎడమ వైపున, మిగిలినవి కుడి వైపున నడపాలన్నారు. ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. పార్కింగ్ లైట్లు లేకుండా పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాలపై రేడియస్ స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. సురక్షితంగా రోడ్డు దాటడం కోసం పాఠశాలలు, పార్కుల దగ్గర రోడ్లపై "నెమ్మదిగా నడపండి" అనే సైన్ బోర్డులను గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఇన్స్పెక్టర్ రాజు, విద్యుత్ శాఖ (ఏఈ) కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ వ్యవస్థలో నిర్లక్ష్యం అస్సలు సహించం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



- ఏప్రిల్ 25లోపు 330 స్లాట్ బుకింగ్‌లు క్లియర్ చేయాలి..
- భూ భారతి ఆమోదిత దరఖాస్తులు వెంటనే అప్డేట్ చేయాలి..
- సాదా బైనామా దరఖాస్తుల్లో తప్పిదాలు అస్సలు ఉండకూడదు..
- రెవెన్యూ శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం జిల్లా / ఖమ్మం టౌన్/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ –:రెవెన్యూ వ్యవస్థలో నిర్లక్ష్యం అస్సలు సహించమని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ, భూ భారతీ, సాదా బైనామా, ఇతర రెవెన్యూ సంబంధిత పెండింగ్ అంశాలపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. అభివృద్ధి పనులు సమయానికి పూర్తి కావాలంటే భూ సేకరణలో ఎటువంటి జాప్యం ఉండకూడదన్నారు. ప్రాజెక్టులకు అవసరమైన భూములను గుర్తించి చట్టబద్ధమైన విధానాల ప్రకారం త్వరితగతిన స్వాధీనం చేసుకోవాలని సూచించారు. ముందుగా పెండింగ్‌లో ఉన్న మెయిన్ కాలువల పనులపై దృష్టి సారించి, అన్ని సమస్యలను పరిష్కరించాలని, రైతులతో చర్చించి వారిని ఒప్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారుల పనులకు సంబంధించిన భూసేకరణ దాదాపు పూర్తయినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో రైతుల వల్ల ఫీల్డ్ స్థాయిలో పనులు నిలిచిపోతున్నా యని తెలిపారు. రెవెన్యూ శాఖ అధికారులు వెంటనే రైతులతో సమన్వయం చేసుకొని భూములను స్వాధీనం చేసుకోవాలని, చట్టంపై అవగాహన కల్పించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ పనులను అడ్డుకోవద్దని స్పష్టం చేశారు. రికార్డులు పరిశీలించి, నాలా ప్రక్రియలు, లేఅవుట్ అనుమతులు, తదితర అంశాలను పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే పరిహారం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మూడవ రైల్వే లైన్‌కు సంబంధించిన పెండింగ్ భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆమోదం పొంది ఇంకా భూ భారతి పోర్టల్‌లో అప్డేట్ కానీ దరఖాస్తులపై సమీక్షించి అప్డేట్ కాకపోవడానికి గల కారణాలపై తహసీల్దార్లను కలెక్టర్ ప్రశ్నించారు. భూ భారతి పోర్టల్‌లో వివరాలను తక్షణమే అప్డేట్ చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను నిబంధనల ప్రకారం త్వరగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని, నిర్దేశిత కాలపరిమితిలో భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఏప్రిల్ 25 లోపు 330 పెండింగ్ స్లాట్ బుకింగ్‌లను తహసీల్దార్లు పూర్తిగా క్లియర్ చేయాలని ఆదేశించారు. పట్టాదారు యాజమాన్యంపై ఎటువంటి సందేహాలు ఉన్నా పరిశీలించి నిబంధనల ప్రకారం పట్టా రద్దు ప్రక్రియను చేపట్టాలని, కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ స్లాట్ బుకింగ్‌లను పెండింగ్‌లో ఉంచకూడదని స్పష్టం చేశారు. సాదా బైనామా దరఖాస్తుల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ హెచ్చరించారు. సాదా బైనామా ప్రక్రియలో ఎటువంటి తప్పిదం ఉండకూడదని, ఏ చిన్న పొరపాటు జరిగినా తహసీల్దార్లపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి దరఖాస్తును స్పష్టంగా, నిబంధనల ప్రకారం పరిశీలించాలని, మంజూరు చేసిన వాటిని క్రాస్ చెక్ చేస్తామని ఎటువంటి అక్రమాలు గుర్తించినా తీవ్ర చర్యలు తీసుకుంటామని తహసీల్దార్లను కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. స్లాట్ బుకింగ్ సేవలను కూడా పూర్తి స్థాయిలో వినియోగం కావడం లేదని అన్నారు. ప్రజలకు స్లాట్ బుకింగ్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత 6 నెలల్లో స్లాట్ బుకింగ్ రద్దులకు గల కారణాలతో సమగ్ర నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అక్రమ గనుల తవ్వకాలపై పూర్తిస్థాయిలో నియంత్రణ విధించాలని జిల్లా కలెక్టర్ కఠిన ఆదేశాలు జారీ చేశారు. అనుమతి లేకుండా ఎటువంటి గనుల తవ్వకాలు జరగ కూడదని, రెవెన్యూ సిబ్బంది సహకారం లేకుండా అక్రమ మైనింగ్ జరగడం అసాధ్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలోనే ఈ అంశంపై కఠిన సూచనలు ఉన్నాయని పేర్కొంటూ, ఎక్కడైనా అక్రమ తవ్వకాలు గుర్తించిన వెంటనే కేసులు నమోదు చేసి, వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు పోలీస్ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా ఎటువంటి వాహనాన్ని విడుదల చేయరాదని హెచ్చరించారు. ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా చేసిన వారిపై 10 వేల, 20 వేలు వంటి చిన్నపాటి జరిమానాలు విధించడం కాకుండా, తప్పనిసరిగా వాహనాలను సీజ్ చేసి, ఆర్‌సీని కూడా స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని తహసీల్దార్లు, ఇరిగేషన్, నేషనల్ హై వే, రైల్వేస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఏడి మైన్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు..నోటుకు లంకె పెట్టినట్లు అనుకున్నారా

**మహిళా బిల్లు, డీలిమిటేషన్‌తో వచ్చే నష్టమేమిటో**

**సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ మండి సంజయ్**

కరీంనగర్,ఏప్రిల్13 డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులతో జరిగే నష్టమేమిటో చెప్పే దమ్ములేక రాజకీయం చేయాలనుకంటున్నారా అని సిఎం రేవంత్‌రెడ్డిని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. డీలిమిటేషన్‌లో భాగంగా ప్రతి రాష్ట్రాని 50 శాతం సీట్ల పెంచితే దక్షిణాదికి జరిగే నష్టమేంటని.. ప్రజల్లో లేనిపోని భయాందోళనలు సృష్టించి విభజించాలనుకుంటున్నారా అని నిలదీశారు. అసలు.. మీరు చెప్పే శాస్త్రీయత ఏమిటి..? డబ్బు సమకూర్చే వాళ్లకే ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారా అని ప్రశ్నించారు. డబ్బుకు, ఓటుకు, సీటుకు లింకు పెడతారా..? లక్ష కోట్లు ఉన్న మీ కుటుంబానికి లక్ష ఓట్లు ఇవ్వాలా..? డబ్బులేని పేదవాడికి ఓటు హక్కు కల్పించొద్దా అని ప్రశ్నల వర్షం కురిపించారు. ముంబయికి, ఢిల్లీకి మాత్రమే అత్యధిక సీట్లు ఉండాలా.. వెనుకబడ్డ ఆదిలాబాద్, పాలమూరు జిల్లాలకు సీట్లు పెంచాల్సిన అవసరమే లేదా అని నిలదీశారు. మీ హైబ్రీడ్ మోడల్ అంటే ఇదేనా అని అన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయడం తగదని చురకలంటించారు. ఇకపోతే చావైనా, బతుకైనా కరీంనగరేనని.. తుది శ్వాస వరకు బీజేపీలోనే ఉంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. బండి సంజయ్ సైతం డాక్టర్ లక్ష్మణ్ మాదిరిగా ఏదో ఒక రాష్ట్రానికి వలస పోక తప్పదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు.

# ప్రజల దాహార్తిని తీర్చడంలో ఇంత నిర్లక్ష్యమా...?

- చలివేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తున్న కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్
- ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ ఎప్రిల్.13/అక్షరం న్యూస్; భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఎండలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ఉష్ణోగ్రతలు ఎక్కువ గానే నమోదవుతున్న క్రమంలో ఎండ వేడి కి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్నా, రద్దీ ప్రాంతాలైనా బస్టాండ్, రైల్వే స్టేషన్, పోస్టాఫీస్, సూపర్ బజార్ , సంత ఏరియా, రామవరం తదితర రద్దీ ప్రాంతాలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంలో కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోంది. ప్రజల దాహార్తిని తీర్చడంలో ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని పలు ప్రాంతాల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వేసవిలో త్రాగు నీటి సదుపాయం కల్పించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ, చాలా చోట్ల చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కూలీలు, ప్రయాణికులు, చిన్నపిల్లలు తాగునీటి కోసం అలమటిస్తున్నారు. మంచి నీళ్ళు దొరకని పరిస్థితుల్లో కూల్ డ్రింక్స్, నీళ్ల బాటిళ్ల కోసం అదనపు డబ్బు ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు విఫలమైన చోట్ల స్వచ్ఛంద సంస్థలు మరియు దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొత్తగూడెం పట్టణ కార్పొరేషన్ , గ్రామపంచాయతీ పరిధిలోని కీలక ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణ లో కలపాలి..

**భద్రాచలం మరియు మణుగూరు లో జేపసీ ఆధ్వర్యంలో భారీ సభ...**

**పాల్గొన్న రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి.**



భద్రాద్రి కొత్తగూడెం / భద్రాచలం/ ఏప్రిల్ 13/ అక్షరం న్యూస్ –:
ఆంధ్రప్రదేశ్ లో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణ లో కలపాలని డిమాండ్ తో భద్రాచలం మరియు మణుగూరు లో జేపసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ సభలో పాల్గొన్న రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి, మాజీ శాసనసభ్యులు ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య. ఈ కారిక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైనారిటీ నాయకులు డా. నయీమ్ ఖురేషి,జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమూద్ ఖాన్.

# మరోమారు ఎదురు కాల్పులు

- మహిళా మావోయిస్టు నాయకురాలు మృతి
- అడవుల్లో కొనసాగుతున్న కూంబింగ్

రాయ్‌పూర్,ఏప్రిల్13 ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు కమాండర్ రూపీ మృతి చెందారు. కాంకేర్ జిల్లాలోని ఛోటే బెట్టియా అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రూపీపై రూ.5 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు అధికారులు తెలిపారు. మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా భద్రతా దళాలు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఈ సందర్భంగా ఇరుపక్షాల మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్ అనంతరం రూపీ మృతదేహంతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు భద్రతా దళాలు వెల్లడించాయి. ఆ ప్రాంతంలో మరికొందరు మావోయిస్టులు దాగి ఉన్నారనే అనుమానంతో విస్తృతంగా గాలింపు కొనసాగుతోంది. గత నెలలో కూడా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు హతమైన సంగతి తెలిసిందే. ఎన్‌కౌంటర్ సమయంలో సుమారు పదిమంది మావోయిస్టులు అక్కడి నుంచి అడవుల్లోకి పారిపోయినట్లు సమాచారం. వారు దట్టమైన అటవీ ప్రాంతాన్ని ఉపయోగించి తప్పించుకున్నారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. వారిని గుర్తించి పట్టుకోవడానికి ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఎన్‌కౌంటర్ అనంతరం ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. భద్రతా బలగాలు అడవిలో గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. మరి కొంతమంది మావోయిస్టులు అటవీలో దాగి ఉండవచ్చనే అనుమానంతో ఆపరేషన్‌ను భద్రతా బలగాలు కొనసాగిస్తున్నాయి. మావోయిస్టుల కదలికలపై గత కొంతకాలంగా భద్రతా బలగాలు నిఘా పెంచాయి. వారికి వచ్చిన సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్‌ను చేపట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ఆపరేషన్ జాగ్రత్తగా కొనసాగుతోంది. ఈ ప్రాంతం గతంలో కూడా మావోయిస్టు కార్యకలా పాలకు కేంద్రంగా ఉంది. తరచూ భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతు న్నాయి.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609